విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శనివారం 6, జూన్ 2026




# మండుటెండలో..
# చంద్రబాబు సైకిల్‌పై సవారీ

## విశాఖ వీధుల్లో సైకిల్‌పై ఫిట్‌నెస్ సందేశం!-వయసు కేవలం సంఖ్య మాత్రమేనని మరోసారి నిరూపించిన సీఎం..-ఆరోగ్యవంతమైన ఏపీ కోసం ఫిట్‌నెస్‌కు ప్రాధాన్యం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

'మహా' విశాఖలో భగభగ మండుతున్న ఎండనూ లెక్కచేయకుండా సీఎం ఎన్.చంద్రబాబునాయుడు సైకిల్ తొక్కుతూ మరోసారి తన ఉత్సాహాన్ని చాటిచెప్పారు. ఆరోగ్యకర జీవనశైలి, ఫిట్‌నెస్‌పై ప్రజల్లో అవగాహన పెంచాలనే లక్ష్యంతో నిర్వహించిన సైకిల్ ర్యాలీలో ఆయన స్వయంగా 8వ పేజీలో

## కైలాసగిరి నుంచి భోగాపురం వరకూ బే సిటీ ప్రాజెక్టు

విశాఖపట్నం,జూన్ 05,ప్రభాతవార్త

బే సిటిగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. విశాఖ ఎకనామిక్ రీజియన్‌పై సీఎం 9 జిల్లాల 8వ పేజీలో



ఏజెన్సీ ప్రాంతాల్లో టూరిజం ప్రాజెక్టులు -విశాఖ ఎకనమిక్ రీజియన్ సమీక్షలో అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



## ఆక్వా రంగంలో ఏపీకి
# గ్లోబల్ హబ్ హోదా..

6 ప్రాంతాలు కలుపుతూ కారిడార్ -బ్లూ ఎకానమీతోనే భవిష్యత్ -ఆర్థికాభివృద్ధి సాధ్యం -దేశాన్ని అగ్రపథాన నిలిపేలా అద్భుతంగా పని చేస్తున్న ప్రధాని మోదీ -సీ-ఫుడ్ ఎగుమతుల జాతీయ వర్క్ షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు -రూ.72 కోట్లతో కాకినాడ పోర్ట్ ఆధునీకరిస్తామన్న కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్







విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఆక్వా రంగానికి భారతదేశం లైట్ హౌస్‌లా ఉంటే... దానికి ఏపీని కేంద్ర బిందువు చేస్తామన్నారు. అమరావతి, భీమవరం, కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం, నెల్లూరు ప్రాంతాలను కలుపుతూ ఆక్వా కారిడార్ అభివృద్ధి చేస్తామని సీఎం ప్రకటించారు. ఈ కారిడార్లో 8వ పేజీలో

## వైకాపాది రాజకీయ నాటకాల పరంపరే

కోడికత్తి, గులకరాయి నుంచి విగ్రహాల ధ్వంసం దాకా అన్నీ సానుభూతి డ్రామాలే -11 సీట్లకే పరిమితమైనా వైఖరి మారలేదు : టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త :

ఐదేళ్లపాటు అరాచక పాలన సాగించిన వైకాపాను గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ఆ పార్టీ నాయకులకు బుద్ధి రాలేదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోడికత్తి డ్రామా నుంచి నంద్యాలలో వైఎస్సార్ విగ్రహం ధ్వంసం వరకు తామే కుట్రలు చేసి, కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మడం వైకాపా అధినేత వైఎస్ జగన్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

### ప్రతిపక్షంలోనూ కుట్ర రాజకీయాలు...

"అధికారంలో ఉన్నప్పుడు కుల, మత, ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టిన వైకాపా... ఇప్పుడు ప్రతిపక్ష హోదాకు కూడా పనికిరారని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టినా మారలేదు" అని పల్లా విమర్శించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రజల దృష్టి మళ్లించడమే జగన్ వ్యూహమని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం సొంత బాబాయి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసును వాడుకున్న చరిత్ర వారిదేనని, అసలు నిందితులను కాపాడుతూ ప్రత్యర్థులపై బురదజల్లడం వైకాపా నైజమన్నారు.

### అభివృద్ధిని అడ్డుకోవడమే లక్ష్యం....

రాజధాని అమరావతి నుంచి విశాఖ పెట్టుబడుల వరకు ప్రతి అంశంపైనా వైకాపా బురదజల్లుతోందని పల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖకు టీసీఎస్, కాగ్నిజెంట్, గూగుల్ వంటి ఐటీ దిగ్గజాలు వస్తుంటే కోర్టుల్లో కేసులు వేసి పెట్టుబడిదారులను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఉచిత బస్సు ప్రయాణం, పోలవరం, అమరావతి నిర్మాణంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తిరుమల, శ్రీశైలం వంటి పవిత్ర పుణ్యక్షేత్రాలను సైతం రాజకీయాలకు వాడుకుంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ పర్యటనలన్నీ రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడానికేనని, గంజాయి కేసుల నిందితులు, రౌడీషీటర్లను పరామర్శిస్తూ నేరాలను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. రోజుకో కుట్రతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్న ఇలాంటి శక్తుల పట్ల రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అభివృద్ధికి అండగా నిలవాలని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ: గంటా




## ముఖ్యమంత్రికి ఘనస్వాగతం

విశాఖపట్నం-ప్రభాతవార్త

విశాఖపట్నం పర్యటన నిమిత్తం ఆంధ్రాయూనివర్సిటీ గ్రౌండ్ ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు వాయుమార్గం ద్వారా చేరుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, ప్రభుత్వ విప్ పీ.వి.జి.ఆర్. నాయుడు (గణబాబు), జిల్లా కలెక్టర్ ఎం. అభిశక్తి కిషోర్, శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, వెలగపూడి రామకృష్ణ బాబు, ఏ పి కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ గండి బాబ్జి, ఎన్ టి ఆర్ వైద్య సేవ సీతంరాజు సుధాకర్, వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ గోపాల్, వి ఎం ఆర్ డి ఎ కమీషనర్ తేజ్ భరత్, జి వి ఎం సి కమీషనర్ కేతన్ ఘర్గ స్వాగతం పలికారు.

## సీఎం చంద్రబాబుతో కలిసి విశాఖలో మొక్కలు నాటిన
# స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పచ్చదనం పెంపుపై స్పీకర్ ఆదర్శం




# సీ ఫుడ్ రవాణాకు పూర్తి సహకారం అందిస్తాం..

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు




సీ ఫుడ్ ఎయిర్ కార్గో రవాణా ఛార్జీలు సరళం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం -కార్గో రవాణాకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. -పొటాటో చిప్స్ అయిన, కండక్టర్ చిప్స్ అయిన సరైన సమయంలో రవాణాకు ఎయిర్ కార్గో నే సమాధానం -పీఎం గతి శక్తిలో భాగంగా భోగాపురం, నోయిడా, నవీ ముంబై విమానాశ్రయాల్లో కార్గో టెర్మినల్స్ అభివృద్ధి

విశాఖపట్నం,జూన్ 05, ప్రభాతవార్త

దేశీయంగా, అంతర్జాతీయంగా సముద్ర ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో రవాణా చేసేందుకు ఎయిర్ కార్గో సదుపాయాలు సిద్ధంగా ఉన్నాయని కేంద్ర పౌర విమానయాన శాఖమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని నోవాటెల్ హోటల్ లో సీ ఫుడ్ ఎక్స్పోర్ట్ అంశంపై జరిగి న నేషనల్ సెమినార్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తో పాటుగా ముఖ్య అతిథిగా రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు సముద్ర ఆహార ఉత్పత్తుల రవాణా విషయంలో విమానయాన శాఖ పూర్తి తోడ్పాటు అందిస్తుందని స్పష్టం చేశారు. దేశీయ రవాణా అయినా, అంతర్జాతీయంగా రవాణా అయినా.. సరైన సమయంలో చేరవేసే వ్యవస్థ మన ఎయిర్ కార్గో వద్ద సిద్ధంగా ఉందని తెలిపారు. ఎయిర్ కార్గో రవాణా ఛార్జీలు కూడా మరింత

## నవీకరించిన పాస్ పుస్తకాల పంపిణీ చేసిన గంటా




## డీటీలకు పదోన్నతులు

తహశీల్దార్లగా పలు చోట్ల పోస్టింగ్‌లు -తక్షణమే విధుల్లో చేరాలి -విశాఖ కలెక్టర్ ఆదేశాలు

విశాఖపట్నం, జూన్ 5 ప్రభాతవార్త

విశాఖ పరిధిలో సీనియర్ డిప్యూటీ తహసీల్దార్లగా పని చేస్తున్న పలువురికి పదోన్నతలు లభించాయి. సీసీఎలఏ ఆదేశాల మేరకు జోన్-1 పరిధిలోని పలువుర్ని పదోన్నతిపై తహసీల్దార్లగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. వారు తమ విధుల్లో తక్షణమే చేరకపోతే వారి పదోన్నతుల్ని కోల్పోతారని, వారికి చెల్లించాల్సిన బకాయిలన్నీ తక్షణమే చెల్లించాలని ట్రెజరీ అధికారుల్ని కలెక్టర్ ఆదేశించారు. ఐసీ ఎస్‌డీసీ విభాగంలో పని చేస్తున్న టి.శ్యామలక్ష్మి తహసీల్దార్‌గా కలెక్టరేట్‌లో డిప్యూటేషన్‌గా నియమించారు. ఆనందపురం తహసీల్దార్ ఎస్. శ్రీనుబాబు (అడహాక్)ను ఆనందపుంర తహసీల్దార్‌గా నియమించారు. విజయనగరం నుంచి వచ్చిన దాడిశెట్టి శైలజను పద్మనాభం వేశారు. డీసీఎస- "వోలో డీటీగా పని చేస్తున్న కె.రామలక్ష్మిని పదోన్నతిపై గాజువాక తహసీల్దార్‌గా నియమించారు. అదే విధంగా కలెక్టరేట్‌లోనూ డిప్యూటేషన్‌పై పని చేయాలని ఆదేశించారు. సీతమ్మధారలో హెచ్‌డీటీగా పని చేస్తున్న త్రినాధరావును గాజువాక తహసీల్దార్ (ఎఫఏసీ)గా, స్టీల్‌ప్లాంట్ ఇన్‌చార్జి ఎస్‌డీసీగా నియమించారు. పెందుర్తిలో పని చేస్తున్న ఐ.వెంకటరావు (అడహాక్)ను జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయ డీటీగా, పెందుర్తి తహసీల్దార్ (ఎఫఏసీ)గా నియమించారు. ఏఎసఆర్ జిల్లా కొయ్యూరు తహసీల్దార్ పి.మురళీబాబు (అడహాక్)ను సీతమ్మధార కార్యాలయంలో హెచ్‌డీటీగా నియమించారు.

## విశాఖ పోర్ట్‌లో చారిత్రక ఘట్టం..
# కేప్ సైజ్ నౌకకు విజయవంతమైన బెర్తింగ్

భారీ కార్గో నౌకల నిర్వహణలో మరో మైలురాయి.. పెరిగిన విశాఖ పోర్ట్ సామర్థ్యం



# కాపాడుకుంటేనే 'పర్యావరణం'.. ఉంటుంది మన భవితవ్యం

## పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన నేతలు, అధికారులు



కొయ్యూరు, జూన్ 5, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యావరణాన్ని కాపాడుకుంటేనే, భవిష్యత్తులో మన పిల్లలకు ఉపకరిస్తుందని పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. శుక్రవారం పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో పలువురు ప్రజా ప్రతి నిధులు, నేతలు, అధికారులు, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలన్నారు. ఈరోజు మనం నాటిన మొక్క, భవిష్యత్తులో మహావృక్షమై మనకు నీడను, జీవితాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొయ్యూరు సీఐ బి.శ్రీనివాసరావు, తహశీల్దార్ కే.ప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, పెదవలస ఫారెస్ట్ రేంజ్ అధికారి ప్రశాంతి కుమారి, కొయ్యూరు ఫారెస్ట్ సెక్షన్ అధికారులు నూకరాజు, స్థానిక నేతలు మేడిబోయిన చక్రారావు, ఎస్‌కేబి ఖాన్, కొప్పిశెట్టి లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్ పేరుతో వైసీపీ చేస్తున్న కుట్రలను ఛేదించాలి

## ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త



సర్ పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కుట్రలను ఛేదించేలా అప్రమత్తంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆ పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయ నగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర అన్నారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు శుక్రవారం అరకు లోయలోని (ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ) పైస్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దొన్ను దొర మాట్లాడుతూ సర్ విషయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరుల ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరుగుతుందన్నారు. అందుకే ఓట్ల తొలగింపు, చేరికల విషయంలో ఏ బూతు పరిధిలో నాయకులు, కార్యకర్తలు ఆ బూతు ఓట్ల చేరికలు తొలగింపు విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎక్కడా ఇబ్బంది లేకుండా తెలుగుదేశం ఓట్లు తొలగించకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా చేర్చే బాధ్యతను నాయకులు తీసుకోవాలన్నారు. కొద్దిపాటి నిర్లక్ష్యం ఎన్నికల మీద ప్రభావం చూపిస్తుందని నిర్లక్ష్యం సరి కాదన్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా లేకుండా మన ఓట్లు తొలగించడానికి అవకాశం లేకుండా చూసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే సామాజిక సమస్యల పరిష్కారం

## నూతన తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ప్రసాద్‌తో నేతలు, అధికారుల భేటీ



కొయ్యూరు, జూన్ 5 ప్రభాతవార్త

విధి నిర్వహణతో పాటు, మానవతా దృక్పథం తో ప్రవర్తించినప్పుడే సామాజిక సమస్యల పరిష్కారం వీలవుతుందని పలువురు నేతలు, అధికారులు నూతన తహసీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన కే.ప్రసాద్‌తో చర్చ భాగంగా అభి ప్రాయపడ్డారు. ఇంతవరకు ఇక్కడ తాసిల్దారుగా నిర్వహిస్తున్న మురళిబాబు స్థానంలో నూతనంగా కే.ప్రసాద్ బాధ్యతలు స్వీకరించడంతో శుక్రవారం ఆయనను ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జిసిసి మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, కొయ్యూరు సీఐ శ్రీనివాస రావు, ఎంపీడీవో జీడివి ప్రసాదరావు, ఫారెస్ట్ శాఖ రేంజర్ ప్రశాంతి కుమారి, బిజెపి నేత మేడిబోయిన చక్రారావు తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని పలు సామాజిక, రాజకీయ, భౌగోళిక సమస్యల పరిష్కారానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, ఇటువంటి రాజకీయ విభేదాలు లేకుండా ఒకరికొకరు సహకరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్‌లో వచ్చే అర్జీలను నిర్ణీత గడువు లోగా పరిష్కరించాలి..

## పిజిఆర్ఎస్‌కు 107 అర్జీలు.. జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ

పాడేరు,జూన్5, ప్రభాతవార్త



సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు 107 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, పాడేరు ఐటిడిఏ పివో ఆదిత్య వర్మ, ఇంచార్జ్ డిఆర్వో ఎమ్‌విఎస్ లోకేశ్వరరావులతో కలిసి సంయుక్తంగా వివిధ మండలాలలోని, గ్రామాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. అర్జీ దారుల నుండి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు అందించి త్వరితగతిన అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులను ఎంత గడువులోగా పరిష్కరిస్తారో ఫిర్యాదుదారునికి తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని అర్జీదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రతి శుక్రవారం జరిగే పిజిఆర్ఎస్ కార్యక్రమానికి తప్పనిసరిగా జిల్లా అధికారి ఆ శాఖకు సంబందించిన సమగ్ర సమాచారంతో హాజరుకావాలని అలా హాజరుకాలేని అధికారి ముందుగానే అనుమతి పొందాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్‌లో జిల్లా అధికారి మాత్రమే ఉండాలని, అర్జీదారుని నమోదు కౌంటర్ దగ్గర కింద స్థాయి శాఖ అధికారి మాత్రమే ఉండేవిధంగా చూడాలని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం మండల స్థాయిలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా పరిష్కార వేదిక నిర్వహించాలని ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని అలా లేని ఎడల వారిపై తగు శాఖపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రతిరోజు ప్రజా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యను వెంటనే పరిష్కరించే దిశగా ఆలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ పిబికె పరిమళ, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి పి. బాబు, భూగర్భ జల వనరుల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్డిఏ పిడి వి.మురళి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి.కృష్ణమూర్తి నాయక్, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల నోడల్ ఆఫీసర్ పిఎస్ కుమార్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మోహన్, ఆర్ బ్ల్యూఎస్ ఈఈ నాగేశ్వరరావు, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి ఝాన్సీ రామ్ పడాల్, లీడ్ బ్యాంకు మేనేజర్ మాతు నాయుడు, వ్యవసాయ శాఖ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, ఐటిడిఏ పరిపాలనాధికారి హేమలత, సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, ఎస్సీ కార్పొరేషన్ అధికారులు పలు మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

# బూతుల పార్టీకి సమాధి కట్టి రెండేళ్లు..!

## వైసీపీ నిరసనలపై మండల టిడిపి నేతల ధ్వజం



కొయ్యూరు జూన్ 5 ప్రభాతవార్త

కక్ష రాజకీయ, బూతుల పార్టీకి రాష్ట్ర ప్రజలు సమాధి కట్టి రెండేళ్లు పూర్తయిందని మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండు సంవత్సరాలలో కూటమి పార్టీ ఏమి చేసిందో ప్రజలకు తెలుసన్నారు. గొడ్డలి పార్టీ చేసే తప్పుడు ప్రచారాలు నమ్మే పరిస్థితుల్లో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు నమ్మేంత వెర్రివాళ్లు కారన్నారు. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తూ వస్తుందన్నారు. వైసిపి గొడ్డలి పార్టీ 2019 ఎన్నికల్లో ఎన్ని దొంగ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారో తెలియదా? అని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ. మద్యపానం నిషేధం, అమలు చేశాక తర్వాత ఓట్లు అడుగుతాం అన్నారని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్, ఇద్దరు పిల్లలకు అమ్మ ఒడి అని, గెలిచిన వెంటనే 3 వేలు పెన్షన్ అని, అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో ఉద్యోగస్తులకు సిపిఎస్ రద్దు చేస్తాం అన్నారని, ప్రతి ఉద్యోగస్తులకి ఇల్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టిస్తాం అన్నారని, ప్రతి పేదవాడికి నాణ్యమైన సన్నబియ్యం ఇస్తానని, ప్రతి ఒక్కరికి కరెంటు 200 యూనిట్లు లోపు ఉన్నవారికి ఉచితంగా ఇస్తానని, వృద్ధులకు 45 సంవత్సరాలకే పెన్షన్ అన్నారని గుర్తు చేశారు. మరి ఈ హామీలన్నీ వైసిపి ప్రభుత్వం అమలు చేసిందా? దీనిని వెన్నుపోటు అనరా? అని ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటు పోతే చాలా ఉన్నాయన్నారు.అందుకే ప్రజలు వైసిపి నమ్మక ద్రోహి పార్టీని 11 దగ్గర పడుకోబెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూనిట్ ఇంఛార్జిలు లింగేటి శంకర్. కూనిశెట్టి చంద్రరావు. బేతాళ అప్పారావు, సుంకరి బాలకృష్ణ, కొర్రు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాధవధార పరిధిలో నేడు పవర్ కట్

మాధవధాం, జూన్ 05,ప్రభాతవార్త

ఏపీఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్ 2లో ఎన్ఎస్టిఎల్ సెక్షన్ లో మాధవధార, ఎన్ ఏ డి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగింపు,విద్యుత్ నిర్వహణ పనుల నిమిత్తం శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఆపరేషనల్ డివిజన్ జోన్ -2 ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి కె నాయుడు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.దీంతో మాధవధార, కనకమహాలక్ష్మి గుడి వీధి,విజేత మార్ట్,అంబేద్కర్ కాలనీ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్,ఎన్ ఏ డి,విమాన్ నగర్,సాకేత పురం ప్రాంతంలో శనివారం విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

# ఎల్నినో ప్రభావంపై అప్రమత్తం

## పీఎండీడీకేవై' ప్రగతిపై వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష జిల్లా కలెక్టర్ టి.నిశాంతి

పాడేరు,జూన్5,ప్రభాతవార్త



జిల్లాలో అమలు జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమా లపై, వ్యవసాయ అనుబంధ శాఖలతో శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ నిషాంతి టి,జిల్లా జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ సంయుక్తంగా సమీక్ష సమా వేశం నిర్వహించారు. జిల్లాలో వ్యవసాయం, ఉద్యానవనం, ఏపీఎంఐపీ మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ, డ్వామా శాఖలతో ప్రస్తుత కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ దాని అనుబంధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పీఎండీడీకేవై కార్యక్రమం కింద ఇప్పటివరకు సాధించిన ప్రగతిని మరియు క్లస్టర్ల వారీగా తీసుకున్న చర్యలను అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షా సమావేశంలో తీసుకున్న ముఖ్య నిర్ణయాలు,ఆదేశాల వివరాలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించి, ఎల్ నినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గినందున, కరువు పరిస్థితులను తట్టుకునేలా ప్రత్యామ్నాయ పంటల సాగు విధా నాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రణాళికాబద్ధమైన చర్యలు, రాబోయే వారం రోజులకు సంబంధించి పీఎండీడీకేవై కింద క్లస్టర్ల వారీగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఆర్బీకేల ద్వారా క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ప్రస్తుతం ఈ కార్యక్రమం కింద 36 పథకాలు పై సమీక్షిస్తూ వస్తాయి వరకు ఒక్కొక్క పథకం రైతు సేవ కేంద్రం నుండి మండల స్థాయి వరకు ఎలా పనిచేస్తున్నాయో వాటిపై ప్రణాళికలు సిద్ధం చేయాలి అన్నారు. రైతు సేవా కేంద్రాలు స్థాయి నుండి మండలాధికారుల వరకు అందరూ సమన్వయంతో బాధ్యతలను నిర్వహించాలని ఆదేశించారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో సంతలు జరిగే ప్రదేశంలో బ్యాంకు రుణాలపై రైతులకు అవగాహన కల్పించి, రైతులకు బ్యాంకు రుణాల ద్వారా అనుసంధానం, బ్యాంకులతో రైతులకు ఇచ్చే రుణాలపై, వారి మధ్య జరిగిన సమావేశంలో బ్యాంకు లావాదేవీలపై సమీక్ష నిర్వహించాలన్నారు. అర్హులైన రైతు లబ్ధిదారులను గుర్తించి, వారికి త్వరితగతిన రుణ సదుపాయం అందేలా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. అధిక దిగుబడినిచ్చే పంటల సాగు, తక్కువ నీటితో ఎక్కువ లాభాలను ఇచ్చే మేలురకపు పంటల విత్తనాలను రైతులకు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన, నివేదికలు, వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, పంటల పరిస్థితిని గమనిస్తూ ప్రతి శుక్రవారం నివేదికలను సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ అధికారి నందు, ఉద్యానవన శాఖ అధికారి,మైక్రో ఇరిగేషన్ శాఖ అధికారి, మత్స్యశాఖ, పట్టుపరిశ్రమ అధికారులు, డ్వామా పీడీ, సహాయ సంచాలకులు పశువర్ధక శాఖ, మార్కెటింగ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుల్ టైమ్ తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించిన అన్నాజీ రావు

## ఎమ్మార్వోను సన్మానించిన జనసేన, టిడిపి నేతలు





గూడెంకొత్త వీధి, జూన్ 5, ప్రభాతవార్త

జీకే వీధి మండలానికి ఫుల్‌టైమ్ తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన అన్నాజీరావును స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ సప్పగడ్డ ఆనంద్,జనసేన పార్టీ నాయకుడు మాజీ పీఏసీఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ తదితరులు అన్నాజీ రావుకు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. అందరి సహకారంతో ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తానని అన్నాజీరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలపై అంగన్వాడీలు దృష్టి సారించాలి

## కొయ్యూరు ఐసిడిఎస్ సిడిపిఓ దేవమణి



కొయ్యూరు జూన్ 5 ప్రభాతవార్త

కృత్రిమ మేధస్సు సాంకేతికతను ఉపయోగించి, 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించే ఒక ఆధునిక పద్ధతి పై అంగన్వాడీ కార్యకర్తలు కు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కొయ్యూరు ఐసిడి యస్ సిడిపిఓ దేవమణి తెలిపారు. శుక్రవారం ఆమె ఆధ్వర్యంలో మొదటి రోజు శిక్షణ తరగతులు ప్రారంభించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యాన్ని, ఎదుగుదలను పర్యవేక్షించడంలో సహాయపడటానికి ఈ టెక్నాలజీని తీసుకురావడం జరిగిందన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లల బరువు, ఎత్తు, మైల్‌స్టోన్స్ (నడక, మాటలు) మాన్యువల్‌గా రికార్డ్ చేస్తారు. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్క్రీనింగ్ ద్వారా మొబైల్ వాడకం, అంగన్వాడీ టీచర్లు ఒక ప్రత్యేకమైన నవచేతన యాప్‌ను ఉపయోగిస్తాం న్నారు. ఫోటోలు, వీడియోల విశ్లేషణ ద్వారా బాబు లేదా పాప నడుస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు తీసిన చిన్న వీడియో లేదా ఫోటోను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఆ పిల్లల వయస్సుకు తగ్గట్టుగా ఎదుగుదల ఉందా? లేదా? అని విశ్లేషిస్తుందన్నారు.

### దీని వల్ల ముఖ్యమైన ఉపయోగాలు

ప్రారంభ దశలోనే గుర్తింపు,పిల్లలలో వచ్చే గుడ్డితనం, వినికిడి లోపాలు, మాటలు రాకపోవడం, లేదా 'ఆటిజం' వంటి మానసిక ఎదుగుదల లోపాలను 6 సంవత్సరాలలోపే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే లేదా మెరుగుపరిచే అవకాశం ఎక్కువ ఉంటుందని సిడిపిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర పాలెం మెడికల్ ఆఫీసర్ జగదీష్, మాట్లాడుతూ 0–6 సంవత్సరాల పిల్లలు శారీరక, మానసిక ఎదుగుదల కు, ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని సలహాలు, సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు , బిపిసి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

ఆనందపురం, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని,భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సమగ్ర శిక్ష ఏపీసీ డాక్టర్ జె. చంద్రశేఖర్ చెప్పారు. ఆనందపురం మండలం, లొడగలవాని పాలెం పంచాయతీ నేలతేరు గ్రామంలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో మొక్కల నాటడం కోసం గుంతలు తీసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఒక మొక్కను నాటడం మాత్రమే కాకుండా దానిని పెంచి పెద్ద చెట్టుగా తీర్చిదిద్దడం కూడా అందరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థినులకు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించి, ప్రకృతి సంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వి.జానకి, జీసీడీవో జి. శ్రీదేవి ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, హార్ట్‌ఫుల్‌నెస్ టీమ్ సభ్యులుతౌడు, పాఠశాల ప్రిన్సిపాల్ డి.చంద్రకళ, ఎస్‌ఎంసీ చైర్మన్ శివాజీ, వైస్ చైర్మన్ మంగా అప్పన్న, కో–ఆప్టెడ్ సభ్యులు దేవుడు బాబు, బంగారాజు పాల్గొన్నారు.

# ఏఐ నవ చేతన యాప్‌పై శిక్షణ



ఆనందపురం, జూన్ 5, ప్రభాతవార్త

పుట్టినప్పటి నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లల్లో అభివృద్ధి లోపాలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స అందించేందుకు రూపొందించిన ఏ ఐ ఆధారిత నవచేతన యాప్ వినియోగంపై ఆనందపురం మండలంలోని వెల్లంకి హైస్కూల్‌లో శుక్రవారం అంగన్వాడీ కార్యకర్తలకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ భీమిలి సీడీపీఓ ఎం.శ్రీదేవి పాల్గొని ఐసీడీఎస్ శాఖ లక్ష్యాలు, అందిస్తున్న సేవలు, అలాగే పిల్లల అభివృద్ధిలో ముఖ్యమైన ఐదు అంశాల గురించి వివరించారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ సేవలు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆనందపురం మెడికల్ ఆఫీసర్ షహనాజ్ బేగం మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలలో కనిపించే వివిధ రకాల అభివృద్ధి లోపాలు, వాటిని ప్రారంభ దశలో గుర్తించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. తదుపరి సూపర్వైజర్లు పి.వి.రత్నం జి.శిరీష మాట్లాడుతూ పిల్లల అభివృద్ధిలో పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే నవచేతన మాడ్యూల్, ఏఐ ఆధారిత యాప్‌ను అంగన్వాడీ కార్యకర్తలు ఎలా వినియోగించాలి, పిల్లల అభివృద్ధి సంబంధిత సమాచారాన్ని ఎలా నమోదు చేయాలి అనే అంశాలపై ప్రాయోగిక శిక్షణ అందించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొని నవచేతన యాప్ వినియోగంపై అవగాహన పెంపొందించుకున్నారు.

# ఇంధన ధరల పెంపు రద్దు చేయాలని సీపీఎం నిరసన ర్యాలీ

ఆనందపురం, జూలై 5, ప్రభాతవార్త





కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ఆనందపురం కూడలిలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు భీమిలి జోన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. సీపీఎం భీమిలి జోన్ కార్యదర్శి ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ పరిస్థితులను సాకుగా చూపుతూ ఇంధన ధరలను పెంచడం వల్ల సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని విమర్శించారు. సీఐటీయూ భీమిలి జోన్ కార్యదర్శి ఎస్. అప్పలనాయుడు మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదలతో వ్యవసాయం, ఆక్వా, రవాణా తదితర రంగాలు సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోలు, డీజిల్‌పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధిస్తున్న అదనపు పన్నులను రద్దు చేయాలని, ప్రజలపై భారం తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పంపాను సూర్యనారాయణ, బంగారు నాయుడు, కె. అప్పలరాము, పి. పైడినాయుడు, శరత్ చంద్ర, ఎన్. రాము తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేద లంగ్ క్యాన్సర్ రోగులకు కెజీహెచ్ శుభవార్త

## స్టేజ్-4 ఊపిరి తిత్తుల క్యాన్సర్‌కు లక్షల ఖరీదు చేసే ఇమ్మునో థెరఫీ చికిత్స కేజీహెచ్‌లో పూర్తిగా ఉచితం -రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇదే ప్రప్రథమం -కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్. ఐ.వాణ



విశాఖపట్నం జూన్ 5, ప్రభాత వార్త

ఊపిరి తిత్తుల క్యాన్సర్ వ్యాధి స్టేజ్ –4 తో భాధపడే నిరు పేద రోగులకు విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి (కేజీహెచ్ ) మెడికల్ ఆంకాలజీ విభాగంశుభవార్త చెప్పింది. ఇకనుంచి స్టేజ్ –4 లంగ్ క్యాన్సర్ రోగులకు లక్షలు ఖరీదు చేసే ఇమ్మునో థెరపి చికిత్సను ఉచితంగా అందించ నునుంది. రాష్ట్రము లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో లంగ్ క్యాన్సర్ చివరిదశ రోగులకు పూర్తి ఉచితంగా ఇమ్యూనో థెరపీ చికిత్స ని క్లినికల్ ట్రయిల్ ద్వారా ప్రప్రథమంగా అందుబాటులో కి తీసుకొని వస్తున్నట్టు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి శుక్రవారం తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నుంచి 65 ఏళ్ళ వయస్సు వరకూ నాలుగవ దశలో గుర్తించబడి లంగ్ క్యాన్సర్ రోగులకు కీమో థెరపీ తోపాటుగా లక్షలు ఖరీదు చేసే ఇమ్యూనో థెరపీమందును క్లినికల్ ట్రయల్ కింద ఏడాది వరకూ పూర్తిగా ఉచితంగా ఇవ్వనున్నట్లు ఆమె తెలిపారు ఒక్కో సైకిల్ కి 4 లక్షలు విలువ చేసే ఇమ్యూనో థెరపీ మందు ప్రతీ మూడు వారాలకోకసారి ఏడాది పొడుగునా 17 సార్లు ఉచితంగా ఇవ్వనున్నట్టు చెప్పారు. కేజీహెచ్ మెడికల్ ఆంకాలజీ విభాగం అధిపతి డాక్టర్ కే. శిల్ప క్లినికల్ ట్రయిల్ కి ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ గా వ్యవహరించ నున్నట్టు తెలిపారు రాష్ట్రము లో ఈ క్లినికల్ ట్రయిల్ జరుగుతున్న ఏకైక ప్రభుత్వ క్యాన్సర్ సెంటర్ కేజీహెచ్ కావడం సంతోషకర మని, ఈ సదావకాశాన్ని నిరుపేద లంగ్ క్యాన్సర్ రోగి సద్వినియోగ పరచుకోవాలని డా.వాణి కోరారు.

# కూటమి ప్రభుత్వం హామీలను విస్మరించింది: తిప్పల దేవన్ రెడ్డి

## పెద్దగంట్యాడ జంక్షన్‌లో వైకాపా ఆధ్వర్యంలో నిరసన-కూటమి ఎన్నికల కరపత్రాల దహనం

గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త



అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలలో ఒక్కదానిని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేయలేదని వైకాపా గాజువాక నియోజక వర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి విమర్శించారు. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం పెద్దగంట్యాడ జంక్షన్‌లో వైకాపా ఆధ్వర్యం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్త లతో కలిసి కూటమి ప్రభుత్వ ఎన్నికల హామీల కరపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.1500, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి కూటమి ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. డీఎస్సీ ఉద్యోగాల భర్తీలో అక్రమాలు జరిగాయని, వాలంటీర్లకు రూ.10 వేలు ఇస్తామని నమ్మించి ఇప్పుడు ఆ వ్యవస్థనే లేకుండా చేశారని మండిపడ్డారు. "గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో రూ.3,32,671 కోట్ల అప్పులు చేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే రూ.3,20,000 కోట్లకు పైగా అప్పులు చేసింది. మొదటి 14 నెలల్లోనే రూ.1,86,361 కోట్లు అప్పులు చేయడం వారి పాలనా వైఫల్యానికి నిదర్శనం" అని ఆరోపించారు. రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటాయని, సామాన్యుడి బతుకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు వైకాపా తరఫున పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మార్డుపూడి పరదేశి, గంట్యాడ గురుమూర్తి, నక్క వెంకటరమణ, ధర్మాల శ్రీనివాస్ రెడ్డి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి, కొయ్య భారతి, గంగులూరి రోజా రాణి, అందిబోయిన అప్పారావు, సంపంగి ఈశ్వరరావు, మంత్రి శంకర్ నారాయణ, మద్దాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కలిసిన బీజేపీ నేత కేవీఎన్ఆర్



గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త

అనపర్తి బీజేపీ ఎమ్మెల్యే, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ రాష్ట్ర కన్వీనర్ నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు (కేవీఎన్ఆర్) మర్యాద పూర్వకంగా కలిశారు. అనపర్తి రామవరంలోని క్యాంపు కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా కేవీఎన్ఆర్ మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నాయకత్వంలో జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించనున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ–2026 కార్యక్రమానికి సంబంధించిన అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. గాజువాక నియోజకవర్గంలోని 309 పోలింగ్ బూత్‌లకు బూత్ లెవెల్ ఏజెంట్–2 (బీఎల్ఏ–2)లను నియమించినట్లు వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే.. ఈ ప్రక్రియపై పలు కీలక జాగ్రత్తలను సూచిస్తూ అభినందించారని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లిని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకుందాం

## 50 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి -నేడు ఉదయం వడ్లపూడి రైల్వే గేట్ వద్దకు తరలిరావాలి -ఏపిఐఐసీ నిర్వాసితుల ప్రతినిధి ఇల్లపు రాము పిలుపు



గాజువాక, జూన్ 6,ప్రభాతవార్త

ఏపీఐఐసీ నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి, మనకు దక్కాల్సిన ఉపాధి హక్కుల సాధన కోసం నిర్వాసితులంతా ఏకతాటిపైకి రావాలని నిర్వాసితుల ప్రతినిధి ఇల్లపు రాము పిలుపునిచ్చారు. వడ్లపూడి, ఫకీర్‌తక్యా, యాదవ జగ్గరాజుపేట, తుంగ్లాం గ్రామాల ఏపీఐఐసీ నిర్వాసితులకు ఆయన ఒక ప్రకటనలో ముఖ్య విజ్ఞప్తి చేశారు. నవి ముంబైకి చెందిన ప్రభుత్వ రంగ సంస్థ 'కొంకణ్ రైల్వే కార్పొరేషన్ లిమిటెడ్' ఆధ్వర్యంలో వడ్లపూడి రైల్వే గేట్ సమీపంలోని రైల్వే వేగన్ వర్క్‌షాప్‌లో ఈ నెల 8వ తేదీ (సోమవారం) నుంచి ఉపాధి నిమిత్తం ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, స్థానిక నిర్వాసితులకు చట్టబద్ధంగా దక్కాల్సిన 50 శాతం ఉద్యోగ అవకాశాలను కల్పించాలని కోరుతూ వర్క్‌షాప్ మేనేజ్‌మెంట్‌కు లెటర్ ద్వారా వినతిపత్రం అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం రేపు అనగా శనివారం (06-06-2026) ఉదయం 9 గంటలకు నిర్వాసితులందరూ వడ్లపూడి రైల్వే గేట్ వద్ద ఉన్న రైల్వే వేగన్ వర్క్‌షాప్ వద్దకు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ ఉపాధి సాధన పోరాటానికి రాజకీయ పార్టీలతో సంబంధం లేదని, రాజకీయాలకు అతీతంగా కేవలం భూములు కోల్పోయిన నిర్వాసితుల ప్రయోజనాల కోసమే ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి బాధిత గ్రామాల్లోని నిర్వాసితులందరూ బాధ్యతగా తరలివచ్చి ఈ వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇల్లపు రాము (9866162466) కోరారు.

# సీడ్ బాల్స్‌ను చల్లడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించవచ్చు



## మల్కాపురం కోరమండల్ గ్రౌండ్‌లో ఘనంగా సీడ్ బాల్స్ తయారీ

గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీటీజీ వనమాలి గాజువాక అధ్యక్షురాలు భారతి ఆధ్వర్యంలో శుక్రవారం మల్కాపురం కోరమండల్ మైదానంలో సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, స్వచ్ఛంద సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మట్టి, ఎరువు, వివిధ రకాల వృక్షాల విత్తనాలతో సీడ్ బాల్స్‌ను తయారు చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో ఖాళీ ప్రదేశాలు, కొండ ప్రాంతాలలో ఈ సీడ్ బాల్స్‌ను చల్లడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదిల్, పేరం రామకృష్ణ రెడ్డి, తులసి, లక్ష్మి ప్రసూన, స్వాతి లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

# పాడేరు ఘాట్ రోడ్‌కు మహర్దశ

## హైవేగా మారనున్న పాడేరు ఘాట్ రోడ్డు

పాడేరు,జూన్5,ప్రభాతవార్త:



పాడేరు నుంచి సబ్బవరం జాతీయ రహదారి వరకు హైవే రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పాడేరు ఘాట్లో హైవే నిర్మానానికి జరుగుతున్న సర్వే దీనికి నిదర్శనం. పాడేరు నుంచి వయా ఘాట్ రోడ్ మీదుగా సబ్బవరం వరకు జాతీయ రహదారి నిర్మాణం చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది పాడేరు ఘాట్ రోడ్లో సింగిల్ లైన్ కావడంతో అల్లూరి జిల్లా పాడేరు కేంద్రం కావడంతో వీఐపీలు వాహనాలు రాకపోకలు రద్దీ తో పాడేరు ఘాటే రోడ్డులో అనేక సార్లు ట్రాఫిక్ జామ్ కావడం ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతూ ఉన్నారు. అంతేకాకుండా భారీ వాహనాలు పాడేరు ఘాట్ రోడ్ మీదుగా రావడంతో మలుపులు వద్ద అప్పుల వద్ద భారీ వాహనాలు నిలిచిపోవడాంతో అనేకసార్లు పాడేరు ఘాట్లో ట్రాఫిక్ జామ్ వస్తుంది. అయితే దీన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం పాడేరు నుంచి సబ్బవరం వరకు జాతీయ రహదారి హైవే నిర్మించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా సర్వే అధికారులు సర్వే ప్రారంభించారు ఘాట్లో సర్వే ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా ఘాట్ లో సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే అనంతరం వారిచ్చిన నివేదిక ఆధారంగా హైవే రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. హేవ్ రోడ్డు పాడేరు నుంచి ఎక్కడ నుంచి ప్రారంభించనున్నారో తెలియాల్సి ఉంది. పాడేరు ఘాట్‌లో ఎక్కడెక్కడ బ్రిడ్జీలు, కల్వర్టులు నిర్మించాలనే దానిపై సర్వే చేస్తున్నారు. హైవే రోడ్డు నిర్మాణం జరిగితే మైదాన ప్రాంతాలకు ముఖ్యంగా ఘాట్లో రవాణా సౌకర్యాలు పూర్తిగా మెరుగుపరమన్నారు.పాడేరు ఘాటు హైవే రోడ్డుగా రూపుదిద్దుకుంటే వాహన చిదాకులకు ఇది గుడ్ న్యూస్ గా చెప్పవచ్చు. పాడేరు నుంచి ఘాట్ రోడ్డు, చోడవరం మీదుగా సబ్బవరం హైవేని కలుపుతూ ఈ నిర్మాణం చేపట్టనున్నట్టు తెలుస్తుంది. హైవే రోడ్డు నిర్మాణం పాడేరు పట్టణం నుంచి హైవే నిర్మాణం ప్రారంభిస్తారా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది ఏది ఏమైనా పాడేరు ఘాటు హైవే రోడ్డుగా మారితే మైదాన ప్రాంతాలకు శరవేగంగా చేరుకునే అవకాశాలు మెరుగ్గా ఉన్నాయి.




## మెగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది

### మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్



అనకాపల్లి , జూన్ 5 (ప్రభాత వార్త):

తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు 9 మెగా డీఎస్సీలు నిర్వహించి 2,16,179 ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం డీఎస్సీని అత్యంత పారదర్శకంగా నిర్వహించారని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా, ఆన్లైన్లో పరీక్షలు నిర్వహించి, ఎటువంటి అపోహలకు తావు లేకుండా, పరీక్ష ఫలితాలను పబ్లిక్ డొమైన్లో పెట్టిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు ఈ ఘనత దక్కుతుందన్నారు. శ్రీభోగలింగేశ్వర దేవస్థానం చైర్మన్ కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ మెగా డీఎస్సీలో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు వారు కష్టపడి చదివి సాధించు కున్న ఉద్యోగాలు మీద రాజకీయ వైరంతో వైసిపి నాయకులు ధర్నాలు ఉద్యమాలు చేయడం భావ్యం కాదని, ఉద్యోగులు పొందిన వారి వైసీపీ కుటుంబ సభ్యులు కూడా ఉన్నారని విషయం మరిచిపోయి దీనిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉద్యోగాలు పొందిన వారు ఉన్నా రని, కార్యక్రమంలో రాష్ట్ర విశ్రాంతిఉద్యోగ సంక్షేమ సంఘం కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు పచ్చని కానుక అందిద్దాం

### ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో ఎమ్మెల్యే విజయ్కుమార్ పిలుపు



( అచ్యుతాపురం, జూన్ 5, ప్రభాతవార్త ) :

పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్య త అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకాన్ని జీవన విధానంగా మార్చుకోవాలని ఎలమం చిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ పిలుపుని చ్చారు.అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలంలోని అచ్యుతాపురం రేషన్ స్కూల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'నెట్ జీరో' కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొందలపు శ్యామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మూలపేట ఛానెల్ హెడ్ రెగ్యులేటర్ పునరుద్ధరణకు శ్రీకారం

( అచ్యుతాపురం జూన్ 5 ప్రభాతవార్త )



మునగపాక మండలం మూలపేట గ్రామంలో నీటి వనరుల పునరుద్ధరణ పథకం కింద చేపట్టనున్న మూలపేట ఛానెల్ హెడ్ రెగ్యులేటర్ పునరుద్ధరణ పనులను ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్కుమార్ ప్రారంభించారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈ ప్రాజెక్టును రూ.18.87 లక్షల వ్యయంతో అమలు చేయనున్నారు. ఏషియన్ పెయింట్స్ సీఎస్ఆర్ నిధుల సహకారంతో, అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ పనులు చేపడుతున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు సాగునీటి సౌకర్యాలు మెరుగుపరచడం, నీటి వనరులను పరిరక్షించడం, వ్యవసాయాభివృద్ధికి తోడ్పడడం లక్ష్యంగా ఇటువంటి పునరుద్ధరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వంతో పాటు కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, గ్రామ ప్రజలు, యువకులు, ఏషియన్ పెయింట్స్ సిబ్బంది, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపు



అనకాపల్లి, జూన్ 5 (ప్రభాత వార్త) :

పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ముఖ్య అతిథిగా విచ్చేసి, పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన ఇల్లు ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన అందరి కనీస బాధ్యత అన్నారు. కార్యాలయంలో అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు, ఎస్.బి డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, ఏవో సిహెచ్.తిలక్ బాబు, ఇన్స్పెక్టర్లు బాల సూర్యారావు, లక్ష్మి, శ్రీనివాసరావు, సేనం రమేష్, పిల్లా రమేష్, రామకృష్ణారావు వివిధ విభాగాల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : రూరల్ సీఐ అశోక్ కుమార్



అనకాపల్లి , జూన్ 5,(ప్రభాత వార్త):

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని రూరల్ సీఐ జి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా శుక్రవారం రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పర్యావరణ పరిరక్షణ మనుగడకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ సమతుల్యతకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా వాటి పరిరక్షణ బాధ్యత తీసుకొని భారీ వృక్షాలుగా మార్చాలని ఆయన ఆకాంక్షించారు. రూరల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జానకయ్య పేటలో మొక్కలు నాటిన కూటమి నాయకులు

(నక్కపల్లి/అడ్డు రోడ్డు, (ప్రభాతవార్త) మండలం లోని జానకయ్య పేట గ్రామంలో పర్యావరణం పరిరక్షణ దినోత్సవం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం పలు పరిసరాల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూటమి నాయకులు చేపట్టారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కురందాసు నూకరాజు , కురందాసు సింహాచలం , కురందాసు అప్పలరాజు, బిజెపి రాష్ట్ర నాయకులు ఈగల వెంకటేశ్వరరావు , స్థానిక పంచాయతీ కార్యదర్శి తాతారావు వీఆర్వో చిట్టిబాబు , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న దర్యాప్తు

(నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త )





ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం లో జరిగిన చోరీ కేసు విషయంలో జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు సీఐ మురళి పెద్ద ఎత్తున దర్యాప్తును కొనసాగిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు డిఎస్పి శ్రీనివాసరావు పోతిరెడ్డి, ఆధ్వర్యంలో దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతుంది. శుక్రవారం కూడా ఆలయ పరిసరాల్లో అణువణువున సీఐ జూరెడ్డి మురళి తోపాటు మిగతా క్రైమ్ విభాగాలకు చెందిన వారు పరిశీలిస్తున్నారు. సీసీ ఫుటేజ్ లను మరొకసారి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ దర్యాప్తు కోసం నియమించిన బృందాలు ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో దర్యాప్తును కొనసాగిస్తున్నారు. నిందితులను వేగంగా పట్టుకునే పనిలో నిమగ్నమై ఉన్నామని సీఐ జూరెడ్డి మురళి స్థానిక విలేకరులకు తెలిపారు.

## రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

(అడ్డురోడ్డు, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లాలోని దేవరాపల్లిలో యువ రైతు పోతల సత్తిబాబు అప్పులు చేసి పంటలకు పెట్టుబడి ఆ పంటలకు గిట్టుబాటు ధర రాక అప్పులు తీర్చలేక ఆత్మాభిమానం చంపుకోలేక ఆత్మహత్య చేసుకొని మరణించడం తక్షణమే ప్రభుత్వం పోతల సత్తిబాబు యువ రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు కోరారు.

## చిత్రలేఖనంతో ఆవిష్కృతమైన పచ్చని లోకం

### పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల ప్రతిభ



అనకాపల్లి , జూన్ 5 , (ప్రభాతవార్త) :

వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ పర్యావరణ స్పృహను అలవరచుకోవాలని రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (ఈఆర్సీ) సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ పిలుపునిచ్చారు. గ్రీన్ క్లబ్ 12వ వార్షికోత్సవం, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా పర్యావరణ పరిరక్షణ అంశంపై గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ గౌరీ గ్రంథాలయంలో చిత్ర లేఖనం పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నుంచి 300 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్బంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో పాల్గొన్న కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సాధ్యం, విద్యార్థులు గీసిన ఈ చిత్రాలు కేవలం రంగుల కలయికలు కావు, ప్రకృతిని కాపాడుకోవాలని మనకు పంపిన సందేశాలు అని కొనియాడారు. విద్యుత్ పొదుపు, సహజ వనరుల వినియోగంలో యువత భాగస్వామ్యం అవసరమని ఆయన గుర్తు చేశారు. పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ఈ పోటీలను గ్రీన్ క్లబ్ నిర్వహించడం అభినందనీయమన్నారు. సృజనాత్మకతకు, ప్రకృతి పట్ల విద్యార్థులకున్న బాధ్యతాయుతమైన ఆలోచనలకు చిత్ర లేఖనం పోటీలు వేదికగా నిలిచాయన్నారు. గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుగ్రహీత కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ కాలుష్యం, వాతావరణ మార్పులు కేవలం సమస్యలు మాత్రమే కావని అవి మానవ మనుగడకు హెచ్చరికలన్నారు. చెట్లు నాటడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని సూచించారు. పర్యావరణ హితమైన అలవాట్లను పెంపొందించుకోవడానికి ఇటువంటి పోటీలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. సబ్ జూనియర్స్ (కిడ్స్)కు పర్యావరణ పరిరక్షణ, 4 నుంచి 7వ తరగతుల విద్యార్థులు (సబ్ జూనియర్స్)కు నీటి సంరక్షణ, 8 నుంచి 10 తరగతుల విద్యార్థులు (సీనియర్స్)కు జీవ వైవిధ్య పరిరక్షణ అంశంపై జరిగిన చిత్రలేఖనం పోటీల విజేతలకు అతిధులు నగదు, సర్టిఫికేట్లు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ప్రతినిధులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్ఎఫ్ఐ), బీరా వినోద్ కుమార్, పెంటకోట ఉమామహే శ్వరరావు, రావూరి అనిత, నైశెట్టి సత్తిబాబు, అనిత, సుంకర పద్మలత, కె.రత్నం, ఉప్పల తాయారు, బుద్ద వరలక్ష్మి, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, మాజీ కార్యదర్శి మళ్లఅ బాపునాయుడు పాల్గొన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

అనకాపల్లి, జూన్ 5 (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు , జూనియర్ ఇంటర్మీడియట్లో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా సమన్వయ అధికారి జి. గ్రేస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి జిల్లాలోని గురుకుల విద్యాలయాల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం జూన్ 8, 2026 (సోమవారం) కౌన్సెలింగ్ నిర్వహించబడుతుంది. కౌన్సెలింగ్ డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం, శ్రీ కృష్ణాపురం (విశాఖపట్నం ) ప్రాంగణంలో ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు జరుగుతుంది. 5వ, 6వ, 7వ, 8వ, 9వ తరగతులు , జూనియర్ ఇంటర్మీడియట్లో ప్రవేశాలు పొందదలచిన విద్యార్థులు తమ ఒరిజినల్ ధ్రువపత్రాలు, కుల, ఆదాయ, జనన ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, మార్కుల మెమోలు తదితర అవసరమైన పత్రాలతో హాజరుకావాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు: 7780107050, 7207000723, 0891-2799641 నెంబర్లతో సంప్రదించగలరు.

## రేపే యాదవ విద్యార్థిని, విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



అనకాపల్లి, జూన్ 5, (ప్రభాత వార్త) :

అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ ఆధ్వర్యంలో జూన్ 7వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి ఈ విద్యా సంవత్సరశీ 2026 లో 10వ తరగతి, ఇంటర్ పరీక్షలలో మెరిట్ సాధించిన యాదవ విద్యార్థిని, విద్యార్థులకు మెరిట్ ప్రోత్సాహకాలు ఇవ్వటం జరుగుతుంది అని జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ అధ్యక్షులు భరణికాన బాబురావు యాదవ్ తెలిపారు.ఇందుకు సంబం దించిన పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సంవత్సరం 260 మంది విద్యార్థులు పురస్కారాలకు ఎంపికయ్యారని చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, ఎంపీ సిఎం రమేష్, గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, వైసీపీ సమన్వయ కర్త మనసాల భరత్, యాదవ సంఘము జాతీయ నాయకులు భరణికాన రామారావు తదితరులు విచ్చేయుచున్నారు అని తెలిపారు.అనకాపల్లి జిల్లా యాదవ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘశీ నాయుకులు భరణికాన నరసింహమూర్తి, సబ్బి శ్రీనివాసరావు, కరక సోమునాయుడు, పంచదార్ల సూరిబాబు, బంధం వెంకటరమణ, మొల్లి ప్రసాద్ వియ్యపు సింహాచలం, మొల్లి నాగు, పంచదార్ల కన్నారావు, కారుకుండి కన్నా, తదితరులు పాల్గొన్నారు.

## సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ నిబంధనపై అవగాహన

ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:



పట్టణములోని పురపాలక సంఘ పరిధిలో 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా మూడవ వారం థీమ్ అయిన మార్కెట్లు, కమర్షియల్ కాంప్లెక్స్లో "సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్- 2026" నిబంధనలపై మున్సిపల్ కమిషనర్ బి.జె.ఎస్.పి. రాజు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్ కలిసి స్థానిక కూరగాయల మార్కెట్, గాంధీనగర్ లోని వివిధ అపార్ట్మెంట్లలో బల్క్ వేస్ట్ జనరేటర్స్ (ఎక్కువ మొత్తంలో చెత్త ఉత్పత్తి చేసే కేంద్రాలు) పనితీరును స్వయంగా పరిశీలించారు. ??చెత్త తయారైన చోటే వ్యర్థాలను వేరు చేయడంపై కమిషనర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. తడి, పొడి చెత్తతో పాటు హానికరమైన వ్యర్థాలు, ఈ-వేస్ట్లను వేర్వేరుగా విభజించాలని అధికారులను కోరారు. వీటిని నిబంధనల ప్రకారం బ్లూ, గ్రీన్, రెడ్, బ్లాక్ కలర్ బిన్లలో వేర్వేరుగా ఉంచి, మున్సిపల్ సిబ్బందికి అందించాలని ప్రజలకు, వ్యాపారులకు ఈ సందర్భంగా స్పష్టంగా వివరించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కొక్కిరాపల్లి బాలికల వసతి గృహంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పల్లా శ్రీనివాసరావు, మున్సిపల్ ఏఈ నానాజీ, మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు అనకాపల్లి జిల్లా సీనియర్ పురుషుల హాకీ జట్టు ఎంపిక



ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లా వేదికగా ఈ నెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరగనున్న అంతర్ జిల్లాల సీనియర్ పురుషుల హాకీ టోర్నమెంట్లో పాల్గొనే అనకాపల్లి జిల్లా జట్టును ఎంపిక చేయనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలు నేడు. (శనివారం) ఉదయం 6:00 గంటల నుంచి స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరుగుతాయని జిల్లా హాకీ అసోసియేషన్ కన్వీనర్ కోటారు నరేష్, ప్రతినిధులు జీవీ రెడ్డి, దాసరి మహేష్, నేవీ రాంబాబు సంయుక్తంగా వెల్లడించారు. అనకాపల్లి జిల్లా పరిధిలోని ఆసక్తి గల హాకీ క్రీడాకారులందరూ నేడు (శనివారం)ఉదయం 6:00 గంటలకల్లా తమ క్రీడా దుస్తులు, అవసరమైన ధృవీకరణ పత్రాలతో యలమంచిలి డిగ్రీ కళాశాల గ్రౌండ్కు చేరుకుని ఎంపిక పోటీల్లో పాల్గొనాలని కోరారు. ?ఈ జిల్లా జట్టు ఎంపిక ప్రక్రియకు అధికారిక సెలెక్టర్గా శెట్టి రమేష్ వ్యవహరిస్తారని అసోసియేషన్ ప్రతినిధులు స్పష్టం చేశారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులు అంతర్ జిల్లాల టోర్నమెంట్లో అనకాపల్లి జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి : కొప్పిశెట్టి



(నక్కపల్లి, ప్రభాతవార్త ):

పర్యావరణ పరిరక్షణలో సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉపమాకలో స్కూలు సచివాలయాల ప్రాంగణంలో మొక్కలు నాటి ప్రతి ఒక్క ఇంటి వద్ద ఒక మొక్క నాటితే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరము కృషి చేసిన వాళ్లమవుతామని మొక్కలు పెంచడం వల్ల సంపూర్ణమైన ఆరోగ్యం పొందగలుగుతామని అన్నారు. ఉపాధి హామీ కూలీలతో పాటు పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్తో పాటు తోలేటి శ్రీను,కొప్పిశెట్టి వాసు, విష్ణు, అప్పారావు, జగదీష్ తోపాటు పలువురు ఉన్నారు.

## వ్యక్తిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు

ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:

మండలంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కులం పేరుతో దూషించినందుకుగాను ఒక వ్యక్తి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే చాకలి నూకరాజు అనే వ్యక్తిని కాండ్రకోట చిరంజీవి అనే వ్యక్తి కులం పేరుతో దూషించాడు అంటూ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు.

## పర్యావరణ పరిరక్షణకై ప్రజలందరూ కృషి చేయాలి

### అనకాపల్లి పట్టణంలో టీడీపీ శ్రేణుల సైకిల్ ర్యాలీ



అనకాపల్లి , జూన్ 5, (ప్రభాత వార్త) :

పర్యావరణ పరిరక్షణకై ప్రజలందరూ కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే పీల గోవింద సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అనకాపల్లి పట్టణంలో శుక్రవారం ఘనంగా సైకిల్ ర్యాలీ జరిగింది.ఈ సందర్భంగా పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డ్ వరకు సుమారు 4కిలో మీటర్లు సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ప్రతి శుక్రవారం నాడు టీడీపీ శ్రేణులు ఎలక్ట్రికల్ లేదా సైకిల్ పై ప్రయాణం చేయాలనీ కోరారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ కాలుష్య నివారణకు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర ,బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు , టీడీపీ బీజేపీ కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## మొక్కల పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలి : చలపతిరావు





ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:

మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లిలో గ్రామజ్యోతి యువతీ యువకుల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, ఎమ్మార్వో వరహాల రావు, సీఐ ధనుంజయరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకాంబిక చెరువుగట్టు ప్రక్కన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షణ ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. మొక్కలు నాటడం వాటి ఎదగడం ద్వారానే సహజమైన ఆక్సిజన్ లభిస్తుందని అన్నారు. అనంతరం రిటైర్డ్ కలెక్టర్ ఐ ఎస్ రావు జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు గ్రామంలో గల పిల్లలకు బుక్స్ అందజేశారు. ఎన్నారై మజ్జి శివకృష్ణ పదవ తరగతి, ఎంతటి ప్రతిభావంతుల విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గొర్లె శివన్నారాయణ, జనసేన పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, మాజీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అబ్దుల్లా, మాజీ సర్పంచ్ కాకర దేవుడు, గ్రామ జ్యోతి యువతి యువకులు పాల్గొన్నారు.

## గ్రామీణ, పట్టణ అంగన్వాడీ కార్యకర్తలకు ఏ వన్ ఆధారిత ఈసిడి స్క్రీనింగ్ శిక్షణ

ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:



పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డు ఉన్నత పాఠశాలలో మండల గ్రామీణ, పట్టణ అంగన్వాడీ కార్యకర్తలకు ఝ1 ఆధారిత ఈసీడి స్క్రీనింగ్ శిక్షణ కార్యక్రమాన్ని డబ్ల్యూ డి సి డబ్ల్యూ పిడి ఎన్ సూర్యలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. శిక్షణ కార్యక్రమంలో పిల్లల అభివృద్ధి మైలురాళ్లు, అభివృద్ధి లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించే విధానం, ఝ1 ఆధారిత స్క్రీనింగ్ ప్రక్రియ, మొబైల్ యాప్ వినియోగం, డేటా నమోదు విధానాలపై అవగాహన కార్యక్రమాన్ని కల్పించారు. చిన్నారులలో అభివృద్ధి సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించడం ద్వారా వారికి సకాలంలో అవసరమైన సేవలు అందించవచ్చునని వివరించారు. శిక్షణ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్ సూర్యలక్ష్మి పరిశీలించారు. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఇందిరాదేవి, వైద్యాధికారి రోహిణి, సూపర్వైజర్ల రమ్య, మీరాభి, అన్నపూర్ణ, అపరంజిని అంగన్వాడీ కార్యకర్తలు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు.

## వారపుసంతలో మజ్జిగ పంపిణీ.!



(నక్కపల్లి ,ప్రభాతవార్త) :

నక్కపల్లి సత్య సాయిబాబా భజన మండలి ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం వారపు సంతకు వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భజన మండలి సభ్యులు కక్కిరాల సురేష్ తో పాటు నున్న విశ్వేశ్వరరావు, కొత్త రాము, భగవాన్ ,నున్న కాశీ విశ్వనాథ్ ,సత్తికొండ, నవర నూకరాజు శర్మ , కర్రి వెంకట సత్యనారాయణ (కే.వి), ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యురాలు కొల్నాటి సుబ్బులక్ష్మి, నున్న పత్తికొండ,తదితరులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పట్టణ పోలీస్ స్టేషన్లో మొక్కలు నాటిన పట్టణ ఎస్సై , ట్రాఫిక్ ఎస్ఐ



ఎలమంచిలి, జూన్ 5, ప్రభాతవార్త:

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో పట్టణ ఎస్సై సావిత్రి, ట్రాఫిక్ ఎస్సే రామకృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ పర్యావరణం కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతని, మొక్కలను నాటికమే కాకుండా వాటిని సంరక్షణ కూడా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్యక్రమంలో పట్టణ పోలీస్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి పుట్టినరోజు వేడుకలు



( నక్కపల్లి రూరల్ ,ప్రభాతవార్త):

ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ జిల్లా కమిటీ సభ్యులు కోసూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నక్కపల్లి లో ఉపాధి కూలీలకు శీతల పానీయాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ రత్న భరత్ యువ మోర్చ అధ్యక్షులు శ్రీరంగం,రమేష్ ,వర్మ రాజు ,గాంధీ ,వేముల రమణ ,శ్రీను, బంగారి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటుదాం : కోసూరి

( నక్కపల్లి, ప్రభాతవార్త):





ఆస్తి సంపాదించడం కంటే ఆరోగ్యాన్ని సంపాదించడం చాలా ముఖ్యమని అదే నినాదంతో ప్రతి ఒక్కరం ప్రతి ఇంటి వద్ద ఒక మొక్క నాటి సంపూర్ణమైన ఆరోగ్యం సంపాదిద్దామని జిల్లా బిజెపి కమిటీ సభ్యులు కోసూరు శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యవరణ దినోత్సవం సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు "అమ్మ పేరు తో ఒక మొక్క" కార్యక్రమం పాయకరావుపేట నియోజక వర్గంలో పాయకరావుపేట మండలం పెదరామభద్రపురం గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం నక్కపల్లి కేజీబీవీ పాఠశాల ప్రాంగణం, తో పాటు వివిధ ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కోసూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నినాదంతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామని కోరారు. సురేంద్ర వర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్న భరత్ , బిజెవైఎంసి జిల్లా అధ్యక్షులు శ్రీరంగం రమేష్ ,కోసూరు శ్రీనివాస్ ,మంచాల గాంధీ ,వేముల రమణ ,మూల స్వామి,సూరిబాబు ,బంగారు శివ ,డాడీ శ్రీను , తో పాటు పలువురు బీజేపీ నాయకులు, జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెలగ సుధాకర్, జనసేన పార్టీ నాయకులు కర్రినానాజీ, టిడిపి నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి ,తదితరులు ఉన్నారు.

## మొక్కలు నాటి సంపూర్ణ ఆరోగ్యం పొందుదాం : డాక్టర్ బంగారయ్య

(నక్కపల్లి ,ప్రభాతవార్త )



ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా భూమి రోజురోజుకీ బాగా వేడెక్కుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు "ఒక మొక్క నాటండి- భూమి వేడిని తగ్గించుకుందాం- మానవజాతిని కాపాడుకుందాం" అనే ఏకైక లక్ష్యంతో ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని కేజీహెచ్ ఆర్ ఎం ఓ డాక్టర్ బంగారయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

## ఆదివాసి పోరాటాలన్నీ.. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలే

పాడేరు, జూన్ 5, ప్రభాతవార్త



ప్రకృతిలో అంతర్భాగమైన ఆదివాసులు అడవులు... పర్వతాలు... నదులు... సహజవనరుల... ప్రాణికోటి రక్షణకు అనుబంధంగానే తమ మనుగడను తరతరాలుగా సాగిస్తువస్తున్నారనీ దండకారణ్య ఉద్యోగ సమితి కేంద్ర కమిటీ సభ్యులు సమరెడ్డి మాణిక్యం పేర్కొన్నారు. చరిత్రలో వలస వాదం... వాణిజ్యవాదం... సామ్రాజ్యవాదం... దోపిడి విధానాలు ...దోపిడి శక్తులు పుట్టుకొచ్చి లాభార్జనే ధ్యేయంగా పరమావధిగా ప్రకృతి సంపద, సహజ వనరుల దోపిడి చేసే క్రమంలో వారు అమానవీయం గా, అత్యంత క్రూరంగా సాగించిన దౌర్జన్యాలు, హత్యాకాండలపై తిరుగుబాటు చేసిన ఆదివాసులు తమ మనుగడ, అస్తిత్వం, సహజ హక్కులు కోసం తమ జీవనంలో అంతర్భాగమైన అడవులు, ప్రకృతి పరిరక్షణ కోసం చేసిన, చేస్తున్న పోరాటాల చరిత్రలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రధానభాగం! ఒక్కమాటలో చెప్పాలంటే ఆదివాసి పోరాటాలన్నీ పర్యావరణ పరిరక్షణ పోరాటాలేనని చెప్పవచ్చు!!! 53వ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శుభాకాంక్షలు మాణిక్యం తెలియజేసారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పాడేరులో సైకిల్ ర్యాలీ

### పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : టీడీపీ రాష్ట్రరాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి సుబ్బారావు



పాడేరు,జూన్5, ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో తెలుగు దేశం పార్టీ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొట్టగుళ్ళి. సుబ్బా రావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. పాడేరు పురవీధుల్లో సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించింది. అనంతరం స్థానిక గిరిజన రైతులకు పూల మొక్కలను, పండ్లు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొట్టగుళ్ళి సుబ్బారావు మాట్లాడుతూ ఒకప్పుడు ప్రకృతి స్వచ్ఛంగా ఉండేదని, వాహనాల వినియోగం తక్కువగా ఉండటం వల్ల కాలుష్యం కూడా పరిమిత స్థాయిలో ఉండేదని అన్నారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం, ప్లాస్టిక్ వినియోగం అధికమవడం వల్ల పర్యావరణం తీవ్ర ముప్పును ఎదుర్కొంటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భావితరాలకు పచ్చని ప్రకృతిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. చెట్లు మనిషికి ప్రాణవాయువును అందించడమే కాకుండా ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, గ్రామ గ్రామాన ఉచిత మొక్కల పంపిణీ చేపడుతూ పచ్చదనాన్ని పెంపొందించే కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యావరణ హిత కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అనవసరంగా వాహనాల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు సైకిళ్లు వినియోగిస్తే కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు. ప్రస్తుతం పెరుగుతున్న గాలి కాలుష్యం కారణంగానే శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అధికమవుతున్నాయని, ప్రకృతి పరిరక్షణ ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని పేర్కొన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని చెట్టుగా పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భూరెడ్డి రామ్ నాయుడు, బీజేపీ మహిళా మోర్చా కేజీయా రాణి, బీసీ సెల్ మాజీ ప్రెసిడెంట్ ప్రశాంత్, కార్లు నాయుడు, వాసవి హిల్స్ ప్రకాష్, గడ్డి కాలనీ మహిళలు ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా మార్పు చేయాలి: సిఐటియు

పాడేరు,జూన్5, ప్రభాతవార్త



పాడేరు ఐటిడిఏ పరిధిలో ఉన్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశలుగా ప్రమోట్ చేయాలని ఏపీ కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం పాడేరు ఐటిడి ముందు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. కార్యక్రమం ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కమ్యూనిటీ హెల్త్ వర్క్లాగా పనిచేస్తూ రోగులకు అనేక సేవలు అందిస్తున్నారని కానీ కేవలం 4వేలు వేతనం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు ఆశ కార్యకర్తలతో సమానంగా పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు వేతనంలో వ్యత్యాసం ఎందుకు ఉందని ప్రశ్నించారు. ఆశలకు పదివేల రూపాయలు వేతనం చెల్లిస్తున్నారని అంతే కాకుండా ఇటీవలే సిఐటియు ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ఉద్యమం ఫలితంగా గ్రాడ్యుటి, గ్రూప్ ఇన్సూరెన్స్, రిటర్మెంట్ బెనిఫిట్ స్కీమ్స్ సాధించుకున్నారని ఇవి ఏవి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు వర్తించడం లేదని అన్నారు ఆశా కార్యకర్తలు నిర్వహిస్తున్న విధులు అన్ని సమానంగా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పనిచేస్తున్నారని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆశలుగా మార్పు చేయాలని పెద్దఎత్తున ఉద్యమిస్తూ ఉన్నత అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని అన్నారు వీళ్లంతా వెనకబడిన గిరిజన ప్రాంతంలో కొండ కోనల్లో కష్టంతో కూడిన పనులు చేస్తున్నారని తక్షణ ప్రభుత్వం ఆలోచించి ఆసాలుగా మార్పు చేయాలని డిమాండ్ చేశారు ఉచితంగా మొబైల్స్ యూనిఫార్మ్ వంటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. భవిష్యత్తులో సమస్త పరిష్కారం కాకపోతే ఐటీడీఏ ముందు సమస్య పరిష్కారం అయ్యేంతవరకు కూర్చొని ఉద్యమిస్తామని అన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.సుందర్రావు మాట్లాడుతూ వర్కర్స్ అందరూ ఐక్యంగా పోరాడితేనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల పట్ల రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందని అన్నారు. అనంతరం ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసుల వారికి డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ, జిల్లా నాయకులు దాసమ్మ, పార్వతి, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పబ్లిసిటీకే పరిమితం..రాష్ట్ర అభివృద్ధి పట్ల శూన్యం

### పాడేరు శాసన సభ్యులు, వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వరరాజు



పాడేరు,జూన్5, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన చంద్రబాబు వెన్నుపోటుకి రెండేళ్లు అనే కార్యక్రమం పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అధ్వర్యంలో పాడేరు జిల్లా కేంద్రం అంబేద్కర్ కూడలి వద్ద వైయస్సార్సీపి నేతలతో కలిసి చంద్రబాబు వెన్నుపోటు పొడిచిన వైనంపై చేసిన సంతకాలు బాండ్ పత్రిక పత్రాలను దహనం చేసి నినాదాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు గడిచిన ఎన్నికల ముందు మ్యానిఫెస్టో సూపర్ సిక్స్ అనేక హామీలు ఇచ్చి ఇప్పటివరకు హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచారని అన్నారు.. ఎన్నికల ప్రచారంలో నోటికి వచ్చినట్టు గడప గడపకు వెళ్లి తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, ఉచిత గ్యాస్, యువతకు ఉద్యోగాలు, రైతులకు భరోసా లేదు, వాలంటీర్ వ్యవస్థ లేదు, పెన్షన్ ల తొలగింపు, ఎన్నో అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలకు నిట్టన ముంచేశారు, కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలపై ప్రజలు గమనించారు, వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యురాలు ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు సీధరి రాంబాబు, జిల్లా మహిళా అధ్యక్షురాలు కురుస పార్వతమ్మ, జిల్లా అధికార ప్రతినిధి కూడా సురేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సీధరి మంగ్లన్న దొరా, నియోజక వర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు శరభ సూర్యనారాయణ, మాజీ ఏఎంసి చైర్మన్ లకే రామసత్యవతి, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కిల్లో ఊర్వశి రాణి, మండల యువజన విభాగం అధ్యక్షుడు గల్లెలి లింగమూర్తి, ఎంపిటిసిలు లకే రామకృష్ణ పాత్రుడు,తాజా మాజీ సర్పంచులు వంతల రాంబాబు, వనుగు బసవన్న దొరా, గొల్లూరి నీలకంతం, బడిమెల సర్పంచ్ సోమెలి లక్ష్మణ రావు, వంతల బొంజుబాబు, పాంగి నాగరాజు, మినుముల కన్నపాత్రుడు, సీనియర్ నాయకులు కిల్లు కోటిబాబు, దూసురు గంగరాజు, ముదిలి సుదర్శన్, వంతల నరేష్, రాజేష్, సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణను అందరి బాధ్యతగా తీసుకోవాలి

### సైకిల్ ర్యాలీలో ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం ప్రాంతీయ జోన్ చైర్మన్ డా.సియ్యారి దొన్ను దొర

అరకులోయ, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవలసిన అవసరం ఉందని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సియ్యారి దొన్ను దొరఅన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శుక్రవారం అరకులోయ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైకిలిస్టులు, పర్యావరణ ప్రేమికులు అందరితో కలిసి అరకులోయ పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం దొన్ను దొర మీడియాతో మాట్లాడారు. నేడు వాతావరణ పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని పర్యావరణాన్ని రక్షించుకోకపోతే భవిష్యత్తు ప్రమాదకరంలో పడిపోతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఫసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడ్డ విభిన్న పరిస్థితుల వలన ఎండల తీవ్రతను కల్లారా చూస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు మరిన్ని ఏర్పడే అవకాశాలు ఉన్నాయని, అందుకే ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని, వాహనాలు వినియోగాన్ని కూడా పరిమితంగా ఉపయోగించాలని, పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణ వేత్తలు శాస్త్రవేత్తలు సూచించిన సూచనలు మనమంతా పాటించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వాలతో సాధ్యం కాదని, వ్యక్తులతో మాత్రమే సాధ్యమవుతుందని, సమాజం ఏక మొత్తంలో పర్యావరణ పరిరక్షణ కృషి చేస్తే మనమంతా భవిష్యత్ ను కాపాడిన వారమవుతామని పేర్కొన్నారు. టిడిపి అరకులోయ మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, ఏఎంసి చైర్మన్ బొరి బొరి లక్ష్మి, మాజీ ఎంపిటిసి కిల్లో కుమార్, సీనియర్ నాయకుడు రాజు పాల్గొన్నారు.

## 6వ తేదీ వరకు యండపల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే క్రాసింగ్ పనులు

### అరకు ట్రాన్స్ కో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.ఎన్.ప్రతాప్

పాడేరు,జూన్5, ప్రభాతవార్త

ఈ నెల 3వ తేదీ నుంచి చేపట్టిన విద్యుత్ మరమ్మత్తు పనులు ఈ నెల 6వ తేదీ వరకు కొనసాగ నున్నాయని యండపల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే క్రాసింగ్ పనుల నిమిత్తం టవర్ సిఫ్టింగ్ కొరకు 132 కేవీ టిబివర- అరకు సర్క్యూట్-2 (రెండు రోజులు), 132 కేవీ టి.బి వర అరకు-సర్క్యూట్-1(ఒక రోజు)లో మాత్రమే విద్యుత్ సరఫరాకు అంతగాయం ఉంటుందని ఏపీ ట్రాన్స్ కో అరకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ.ఎన్.ప్రతాప్ పేర్కొన్నారు. మరమ్మత్తుల నిమిత్తం దాని పరిధిలో (అరకు,పాడేరు, డుంబ్రిగుడ, హుకుంపేటలో) అత్యవసర సమయంలో తప్పా సాధారణంగా విద్యుత్ సరఫరాకు ఆటంకం ఉండదని కావునా వినియోగదారులు విద్యుత్ శాఖకు సహకరించ వలసిందిగా డిఈఈ పీఎన్.ప్రతాప్ కోరారు.

## అమ్మవారి భక్తులకు అన్న ప్రసాదం ఏర్పాటు

పాడేరు,జూన్5,ప్రభాతవార్త:



పాడేరు గిరిజన ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ వారి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్, పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాల మేరకు శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒక్క కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. మాజీ జెడ్పిటిసి రొబ్బ ఉషారాణి, బాకూరు పాండురాజు, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటి బాబు నాయుడు,ఆలయ కమిటీ సభ్యులు చల్లా రామకృష్ణ, భోనంగి వెంకటరమణ, కిల్లు చంద్రమోహన్ కుమార్, కొణతాల సతీష్, గూడెపు సూర్య ప్రకాష్ కురస లక్ష్మయ్య, పలాసి రమణమ్మ, కూర రాము, బడగాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్‌ల ద్వారా వినియోగదారులకు సేవలు

పాడేరు,జూన్5,ప్రభాతవార్త

పాడేరు డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ల సేవలను వినియోగదారులు వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ. వేణుగోపాల్ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.ఈ వర్షాకాలం నేపథ్యంలో ఎటువంటి విద్యుత్ సమస్యలు ఏర్పడిన తక్షణమే కంట్రోల్ రూమ్ నెంబర్లకు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. సర్కిల్ స్థాయిలో కంట్రోల్ రూమ్ నెంబర్: 9490610027, ఏఈ 944816362, జేఈ హుకుంపేట: 8328313769, ఏఈ పెదబయలు, ముంచంగిపుట్టు: 9440816363, ఏఈ అరకు, డుంబ్రిగూడ: 9440814223,, ఏఈ అనంతగిరి: 9440816364, ఏఈ చింతపల్లి: 9440812554, జేఈ జి. కె.వీధి 9492747592, ఏలఈ జీ మాడుగుల: 9490614773, ఏఈ కొయ్యూరు: 9440812557 నెంబర్లను వినియోగదారులు సంప్రదించాలని ఈ ఈ వేణుగోపాల్ సూచించారు.

## బైక్ ప్రమాదంలో గాయపడి మృత్యువుతో పోరాడుతూ ఇద్దరు గిరిజనులు మృతి

గూడెం కొత్తవీధి, జూన్ 5, ప్రభాతవార్త



మండలంలోని నాలుగు రోజుల క్రితం పెట్రోల్ బంక్ సమీపంలో బైక్ ప్రమాదం జరిగింన సంగతి తెలిసిందే. అయితే రోడ్డు ప్రమాదంలో గాయపడి మృత్యువుతో పోరాడుతూ ఇద్దరు గిరిజనులు శుక్రవారం మృతి చెందారు. జీకేవీధి పెట్రోల్ బంక్ రోడ్డుపై సోమవారం రాత్రి రోడ్డుపై నడిచి వెళుతున్న వ్యక్తిని బైక్ ఢీకొన్న సంగతి తెలిసిందే.ఈ ఘటనలో పాదాచారుడు గాసిరామ్, వాహనదారుడు బాబూరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరూ ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడారు. గురువారం రాత్రి గాసిరాం చనిపోగా శుక్రవారం బాబురావు చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

### జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ

డుంబ్రిగుడ, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడనని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీపూజ అన్నారు. మండలంలోని అంజోడ సిల్క్ ఫాం పీనరిలో శాంతినగర్ వన సంరక్షణ సమితి, అటవీ సిబ్బంది నేతృత్వాన శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ విత్తన బంతులను పరిశీలించి వాటి ఆవశ్యకతపై అడిగి తెలుసున్నారు. ముందుగా మొక్కలను ఆమె నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడి మొక్కలు నాటాలన్నారు. పచ్చని మొక్కలతో జీవరాశులకు మేలు చేకురేందుకు దోహదపడుతుందని అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే భవిష్యత్తు సురక్షితంగా ఉండడమే కాకుండా భవిష్యత్తు తరాల వారికి వెన్నుగా నిలిచే వారవుతామని ఆమె సూచించారు. డీఎఫో ఉమామహేశ్వరి, అరకు అటవీశాఖ రేంజర్ బి.కోటేశ్వరరావు, సిబ్బంది, వన సంరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## శ్రమకి తగ్గ వేతనం చెల్లించాలని కార్మికుల ఆందోళన

డుంబ్రిగుడ, జూన్ 05 ప్రభాతవార్త




మధ్యాహ్న భోజన కార్మికులకు శ్రమకి తగ్గ వేతనం రూ.10వేలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పోతురాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సీఐటీయూ శుక్రవారం అధ్వర్యాన శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ రహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని చేపట్టారు. అనంతరం ఆర్ఐ రాముకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను గుర్తించి కార్మిక చట్టాలకు అనుగుణంగా కనీస వేతనాలు చెల్లించే చర్యలు తీసుకోవాలన్నారు. వారికి ఇచ్చే వేతనం ప్రతినెల 1న చెల్లిస్తూ మెనూ ఛార్జీలు ఒక్కోక్క విద్యార్థికి రూ.20లు చెల్లించాలని చెప్పారు. ప్రతినెల 5లోపు మెస్ బిల్లులు చెల్లించి, వంట పాత్రలకు ఇచ్చే నిధులను విడుదల చేయాలన్నారు. గ్రూపు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించి, గుర్తింపు కార్డులు, యూనిఫాం ప్రమాదం వాటిల్లితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్రేషియ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు సింహాచలం, రాణి, రాజులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### ప్రతి పంచాయితీలో మళ్లీ వైస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి : పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు

పాడేరు, జూన్5, ప్రభాతవార్త



రానున్న స్థానిక ఎన్నికల్లో పాడేరు మండలంలో ప్రతి పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాడేరు ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు పిలుపు నిచ్చారు. పాడేరు శాసన సభ్యులు క్యాంప్ కార్యాలయంలో పాడేరు మండల నాయకులతో శుక్రవారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 24 పంచాయితీకి సంబంధించిన నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ రానున్న స్థానిక ఎన్నికల్లో పాడేరు మండలంలో ప్రతి పంచాయతీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలపై గడప గడపకు తెలియజేయాలన్నారు. అలాగే ఓటర్ల వెరిఫికేషన్‌పై కూటమి చేస్తున్న కుట్రలను ప్రజలకు తెలియ జేస్తూ నాయకు లందరూ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు, అలాగే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐడి కార్డు వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. అలాగే ఈనెల 12న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసన ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చూడండి : డా.సియ్యారి దొన్ను దొర

అరకు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త



వేసవి ఎండలు చాలా తీవ్రంగా ఉన్నాయని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్ఆర్టీసీ విజయ నగరం ప్రాంతీయ జోన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ డా.సియ్యారి దొన్ను దొర అన్నారు. తాగునీరు, డ్రైనేజీ, కొత్త పెన్షన్ల పైన వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. దొన్ను దొర మాట్లాడుతూ గ్రామాల్లో ఇప్పటికీ తాగునీటి సమస్యపై ఫిర్యాదులు వస్తుండడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌లో భాగంగా ప్రతి ఇంటికి తాగునీటి సరఫరా చేయాలనే లక్ష్యంతో పని చేస్తుంటే ఇంకా తమ గ్రామాల్లో నీరు అందడం లేదని ఫిర్యాదులు రావడం బాధనిపిస్తుందన్నారు. ఎక్కడెక్కడ తగినీటి సమస్యలు ఉన్నాయో అధికారులు వెంటనే గుర్తించి ఆ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవి నేపథ్యంలో చాలా విపరీతంగా ఎండలు కాస్తున్న నేపథ్యంలో తాగునీరు లేక ప్రజలు అల్లాడి పరిస్థితి రాకూడదన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈనెల 12వ తేదీ నుంచి నూతన పెన్షన్ నమోదుకు ప్రభుత్వ ఆప్షను అవునందని తెలిపారు.అరకులోయ మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్, ఏఎంసి చైర్మన్ బోరి బోరి లక్ష్మి, మాజీ ఎంపీటీసీ కుమార్, సీనియర్ నాయకుడు రాజు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ పర్యావరణ దినోత్సవం - 2026 మహోత్సవం

### ప్రకృతి స్ఫూర్తితో... వాతావరణ పరిరక్షణే మన భవిత" -అమ్మ పేరుతో ఒక చెట్టు నాటుదాం ప్రకృతి సమతుల్యతను కాపాడుదాం : జిల్లా కలెక్టర్ టి.నిశాంతి పిలుపు

పాడేరు,జూన్5,ప్రభాతవార్త



పర్యావరణాన్ని రక్షించుకోవడం మనందరి బాధ్యత. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలిని, పచ్చని పరిసరాలను అందించడానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయం గిరిజన బాలికల హాస్టల్ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా అటవీశాఖ వారు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మొక్కలను నాటారు. అలాగే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం-అనంత అరణ్య ప్లాంటేషన్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వివిధ జిల్లాల నుండి సమ్మర్ క్యాంపులో పాల్గొని కంప్యూటర్ శిక్షణ, ఎ1, యోగ, ఆరోగ్యం, న్యూట్రిషన్, ఇమ్యూనిటీ పవర్, వంటి వివిధ హంసలపై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ శిక్షణ ద్వారా అన్ని రంగాలలో రాణించే విధంగా తరిఫీదవాలన్నారు. వారు నేర్చుకున్న అంశాలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "పర్యావరణ సమతుల్యత సాధించాలంటే ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటాలి. ఈ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దానిని సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ప్రతిఒక్కరు అమ్మ పేరున ఒక చెట్టు, మనకు జన్మనిచ్చిన అమ్మపై ఉన్న ప్రేమను చాటుకుంటూ, భూమాతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ "అమ్మ పేరున ఒక చెట్టు" నాటాలని ప్రత్యేక పిలుపు. ఒక మొక్క - ఒక భవిష్యత్తు: ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. పాడేరు మెడికల్ కాలేజ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపల్ చంద్రమోహన్,ప్రొఫెసర్ లక్ష్మి కుమారిలతో పాల్గొని మొక్కలను నాటే కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్,అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్, డా.వంపురు గంగలయ్య, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి,జిసిసి డైరెక్టర్ బొర్ర నాగరాజు, జిల్లా ఫారెస్ట్ అధికారి ఉమామహేశ్వరి, డ్వామా పిడి విద్యాసాగర్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ పిబికే పరిమళ, ఐసిడిఎస్ పిడి ఝాన్సీరాం, డిపిఒ చంద్రశేఖర్ రావు, డిఎల్‌పిఒ పిఎస్ కుమార్, ఏపీ ఎస్ఎస్ఏ స్వామి నాయుడు, గురుకులం ఓఎస్డి మూర్తి, యుహెచ్‌డిఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీదారులకు ఉచిత భోజనం

పాడేరు, జూన్ 5, ప్రభాతవార్త




సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ, అన్న క్యాంటీన్' సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పరిపాలనవిభాగం వారు కలిసి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పాల్గొన్న ఆర్జీదారులకు ఉచిత భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ ఉచిత భోజనం ప్రతి వారం జిల్లా నలుమూలల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్)కు వచ్చే అర్జీదారుల సౌకర్యార్థం, ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే గిరిజనులు, పేద ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడటం, ఆకలి తీర్చడం బాధ్యతగా భావించి, ఈ భోజనం ఏర్పాటు చేశామన్నారు. కొంతమంది బయట భోజనం చేయలేక ఆకలితో తిరిగి వెళ్లే వారికి ఇదొక మంచి అవకాశం అని, అలాగె పిజిఆర్ఎస్‌లో వారి సమస్యలను చెప్పుకున్నందుకు వచ్చిన అర్జీదారుల ప్రతి ఒక్కరికి ఈ భోజన సదుపాయం అందించడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ పాడేరు విభాగం, అన్న క్యాంటీన్ నిర్వాహకుల సంయుక్తశీగా నిర్వహించే ఈ ఉచిత భోజనం కార్యక్రమం పిజిఆర్ఎస్ అర్జీదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి ఎన్నో ఆశలతో ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కనీస వసతులు కల్పించడం తమ బాధ్యతని, అందులో భాగంగానే ఈ ఉచిత భోజన పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సదుపాయాన్ని అర్జీదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏవో హేమలత, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పీబికే పరిమళ,,అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్న క్యాంటీన్ ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంకాడ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో టీడీపీ యూనిట్ స్థాయి సమావేశం



గూడెంకొత్తవీధి జూన్ 5, ప్రభాతవార్త

జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ పరిధిలోని పెద్ద జడుమూరు, చిన్న జడుమూరు, గ్రామాలలో గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు అధ్యక్షతన యూనిట్ స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు, క్లస్టర్ ఇంచార్జ్ పడేలు పాండురాజు హాజరై గ్రామంలోని పలు సమస్యల కొరకు చర్చించడం జరిగింది. ప్రధానంగా వాటర్ సమస్య, సిసి రోడ్ల సమస్య, డ్రైనేజీలు మిగతా అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమస్యలపై గ్రామస్తుల సమక్షంలో ఒక తీర్మానం చేసుకొని తీర్మానం కాపీని మై టిడిపి ఆప్ ద్వారా పార్టీ కార్యాలయానికి పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండలరావు మాట్లాడుతూ మీ గ్రామంలో ఏ విధమైన సమస్యలు ఉన్నాయి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతూన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మీకు ఏ సమస్య ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు, తెలుగు యువత నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ తగ్గి సోమరాజు, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, తెలుగు యువత మండల ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు కాకూరు చిన్న శివ కేశవ, గ్రామ కమిటీ కోశాధికారి దేసగిరి సంజీవరావు, మామిడి సత్యవతి, అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైతులకు భూ హక్కు పత్రాల పంపిణీ

గూడెం కొత్తవీధి జూన్ 5, ప్రభాతవార్త



సాగులు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు భూమి హక్కు పత్రాల (పట్టాల) పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న స్థలాలకు సంబంధించి నిరుపేదలకు, ముఖ్యంగా గిరిజన కుటుంబాలకు ఈ పట్టాలను అందజేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో మాజీ వైస్ సర్పంచ్ రాజు, సర్పంచ్ బుజ్జి బాబు, ఆదివాసీ నాయకులు రాజుబాబు, పెసా కమిటీ అధ్యక్షులు సత్తిబాబు, జే.ఏసీ నాయకులు ఎల్.రామచంద్ర, వి.ఆర్.ఓ, సాగులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమకు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న భూమి హక్కులు లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష



అరకు రూరల్, జూన్ 5, ప్రభాతవార్త

అరకులోయ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల పరిధిలో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, విద్య, వైద్యం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజా సమస్యలను సభ్యులు సమావేశ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వాటిపై వివరణలు అందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. అలాగే మండల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు తమ సూచనలు, సలహాలు అందించారు. సమావేశంలో ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని, అభివృద్ధి కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వీసం ప్రసాద్, మండల తహసీల్దార్ జి.రాజా శ్రీధర్, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు-1 కిల్లో రామన్న, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు-2 కొర్రా సుమాంజలి, మండల ప్రాదేశిక సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు షేక్ రహితుల, ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, మండల ప్రజా పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## పద్మనాభంలో వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమానికి విశేష స్పందన

పద్మనాభం, జూన్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు కె.లక్ష్మణరావు, ఎంపీపీ కె.రాంబాబు ఆధ్వర్యంలో శుక్రవారం పద్మనాభంలో నిర్వహించిన టీడీపీ వెన్నుపోటుకి రెండేళ్లు కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన నియోజకవర్గ సమన్వయ కర్త చిన్నశ్రీను ముందుగా వై ఎస్ ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం జంక్షనులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మానవహారం నిర్వహించి పలు నినాదాలు చేసి, నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోర విఫలమైందని ఆయన ఆరోపించారు. ఎన్నికల హామీల కరపత్రాలను దహనం చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారప్పడు, ఆదిబాబు, ఈశ్వరరావు,మురళీరాజు, గోవింద,తాలాడ పద్మనాభం,అల్లు అప్పలరాజు,నారాయణరావు,పాల్గొన్నారు.

## పద్మనాభం నూతన ఎమ్మార్వోగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.శైలజ

పద్మనాభం,జూన్ 5, ప్రభాతవార్త



పద్మనాభం మండల నూతన తహాశీల్దారు గా దాడిశెట్టి శైలజ శుక్రవారం పద్మనాభం తహాశీల్దారు కార్యాలయంలో పదవీ బాధ్య తలు చేపట్టారు. అయితే ఉప తహాశీల్దారు చంద్రశేఖర్ ఆమెకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. శైలజ విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండల ఉప తహాశీల్దారుగా పనిచేసి,అక్కడ నుండి విజయనగరం కలెక్టర్ కార్యాలయంలో భూ సేకరణ విభాగంలో పనిచేసి పదోన్నతిపై పద్మనాభం తహాశీల్దారుగా నియమితులయ్యారు. అయితే ముఖ్యంగా రైతులకు సంబందించి భూ సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరిస్తారని ఆమె అన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మురళీనగర్‌లో ఘనంగా సీడ్ బాల్ కార్యక్రమం

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మురళీనగర్ వైశాకి పార్క్‌లో వనమాలి గార్డెనింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో సీడ్ బాల్ తయారీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సిటిజి మన కూరగాయల తోట మరియు వనమాలి బృందం సంయుక్తంగా విశాఖపట్నం నగరంలోని 20 ప్రాంతాల్లో సీడ్ బాల్ కార్యక్రమాలను నిర్వహించి సుమారు ఏకకాలంలో 50,000 సీడ్ బాల్స్ తయారు చేయించింది. మురళీనగర్ వైశాకి పార్క్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పార్క్ యాజమాన్యం, వనిత వాకర్స్ క్లబ్ సభ్యులు, వివిధ వాకింగ్ గ్రూపుల సభ్యులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని వనమాలి ఫౌండర్స్ అరుణ అరవల, సరిత మల్ల, జ్యోతి నాదెళ్ల సంయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి పూర్తి సహాయ సహకారాలు అందించిన వైశాకి పార్క్ ప్రెసిడెంట్ సన్నపుల వరప్రసాద్, సెక్రటరీ రాజు, పొందూరు సూర్యనారాయణగారు మా వాకర్స్ ప్రెసిడెంట్ అప్పలకొండ గారు సెక్రెటరీ గారు సాయిరాం గారువనిత వాకర్స్ ప్రెసిడెంట్ సుదీత మా వాకర్స్‌తో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ వనమాలి బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

## జూ పార్కులో ఘనంగా పర్యావరణ దినోత్సవం

### సోలార్ ప్లాంట్ల ప్రారంభం, జంతువుల దత్తత

ఆరిలోవ, జూన్ 5, ప్రభాతవార్త



విశాఖలోని ఇందిరా గాంధీ జంతుప్రదర్శన శాలలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వాతావరణ చర్య అనే ఇతివృత్తంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూ పార్క్ లో పలు పర్యావరణ అనుకూల కార్యక్రమాలు చేపట్టారు. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా తమ కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద జూలోని వన్యప్రాణి భవన్, ప్రైమేట్ విభాగం,ఫీడ్ స్టోర్ల వద్ద ఏర్పాటు చేసిన 25కిలో వాట్ల సామర్థ్యం గల రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ వ్యవస్థలను ప్రధాన అటవీ సంరక్షణాధికారి ఐ.కాశీ విశ్వనాథ రాజు ఐఎఫ్ఎస్ ప్రారంభించారు. జూ స్వయం సమృద్ధికి,కాలుష్య రహిత నిర్వహణకు ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని ఆయన పేర్కొన్నారు. ఏపీ కాలుష్య నియంత్రణ మండలి,జీవీఎంసీ, ఇండియా,జేసీఐ వైజాగ్ ఎక్సలెన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణపై నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో 110మంది విద్యార్థులు పాల్గొన్నారు.నేచర్ గార్డెనర్స్ గ్రూప్ వ్యవస్థాపకురాలు ఐశ్వర్య మాచవరపు జూ ప్రాంగణంలో నాటడానికి 100 మొక్కలను అందజేశారు. జూలోని వన్యప్రాణుల దత్తత కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. రావు కుటుంబానికి చెందిన ఎ.శ్యామలత బృందం లక్ష్మి అనే ఏనుగును 6నెలల కాలానికి 2,16,000 విరాళంతో దత్తత తీసుకున్నారు. రెండేళ్ల చిన్నారి ధీమహి అడబాల ఇటీవల జన్మించిన సింహపు పిల్లను 90వేలు, మీర్కాట్‌ను దత్తత కోసం 10 వేలు విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో జూ క్యూరేటర్ జి.మంగమ్మ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం. రవీంద్రనాథ్, క్లస్టర్ హెడ్ డి.ఎస్.వర్మ, జూ అధికారులు పాల్గొన్నారు.



## గాజువాక రామాలయంలో చోరీ

### -24 గంటల్లో నిందితుడి అరెస్ట్

గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త

గాజువాక చట్టివానిపాలెంలోని రామాల యంలో చోరీకి పాల్పడిన నిందితుడిని పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. క్రైమ్ ఎస్ఐ హరికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. రామాలయంలో గురువారం ఉదయం వెండి వస్తువులు చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై త్వరితగతిన దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. వడ్లపూడి ప్రాంతానికి చెందిన చీపుర్ల పవన్ అనే యువకుడిని నిందితుడిగా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి చోరీకి గురైన వెండి వస్తువులను (చోరీ సొత్తు) స్వాధీనం చేసుకుని, అనంతరం అతనికి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ నాయకులు

ఆనందపురం, జూన్ 5, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆనందపురం మండలం పాలవలస గ్రామంలో విశాఖ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పొట్నూరు వెంకట కృష్ణారావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు జాతీయ ఉపాధి హామీ పథకం శ్రామికులతో కలిసి మొక్కలు నాటడంతో పాటు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు ఎం.ఎం.ఎన్. పరశు రామరాజు, రాష్ట్ర కిసాన్ మోర్చా కన్వీనర్ పాకలపాటి రవిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరశు రామరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్క నాటి, దానిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శులు డి.రామకృష్ణరాజు, డి.పి. రాజు, ఉపాధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీను, కొలుసు శ్రీను, హంష మహేష్, కార్యదర్శులు డి.సుధాకర్ వర్మ, టి.అప్పన్న, జిల్లా కార్యవర్గ సభ్యుడు మీసాల రామునాయుడు, మహిళా మోర్చా ట్రెజరర్ మాదబత్తుల బుజ్జి, మండల బీజేపీ ఉపాధ్యక్షులు బంక సీతం నాయుడు, నిమ్మకాయల అప్పలరాజు, వి.ఆర్.పి. పుష్ప పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ: గంటా

మధురవాడ, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణాన్ని కాపాడుకోవడం ద్వారానే భూమిపై మానవ మనుగడను రక్షించుకోగలుగుతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సందర్భంగా శుక్రవారం మిథిలాపురి లే అవుట్ గాంధీ విగ్రహం నుంచి మొగదారమ్మ పార్కు వరకూ ఆయన సైకిల్ నడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాలి, నీరు వంటి సహజ వనరులు కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. "పర్యావరణ పరిరక్షణకు నేను సైతం" అన్న సీఎం చంద్రబాబు పిలుపు మేరకు ప్రజలందరూ ఇంధన పొదుపు సంకల్పాన్ని తీసుకోవాలని కోరారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి ఉష్ణోగ్రతలు పెరగకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. అనంతరం పార్కు కమిటీ సభ్యులతో కలసి గంటా మొక్కలు నాటారు. జోనల్ కమిషనర్ వి.అయ్యప్ప నాయుడు, ఏఎంహెచ్ఓ రవి కుమార్, డీఈ మణికుమార్, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గరే గుర్నాథ్, పిల్లా వెంకట్రావు, నాగోతి సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, మామిడి దుర్గారావు, నాగోతి సూర్య ప్రకాష్, గాదు చిన్ని కుమారి లక్ష్మి, చెట్టుపల్లి సన్యాసిరావు, నమ్మి రమణ, చెట్టుపల్లి గోపీ, పిల్లా మోహన్ కృష్ణ, నాగోతి శివాజీ, నాగోతి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంక్రీటుపై పచ్చని నందనవనం!

### 63 ఏళ్ల వయసులో మిద్దెతోట సాగు చేస్తున్న రాజేశ్వరి -పుట్టినరోజులకు 'మొక్కల' బహుమతి

గాజువాక,జూన్ 5,ప్రభాతవార్త



పచ్చదనంపై ఆమెకున్న మక్కువ.. కాంక్రీటు వనాన్ని సైతం నందనవనంగా మార్చేలా చేసింది. వయసు అరవై దాటినా.. పట్టుదలతో తన ఇంటి మేడపైనే అరుదైన పండ్లు, కూరగాయలను పండిస్తూ తోటివారికి ఆదర్శంగా నిలుస్తున్నారు గాజువాక శ్రీరాంనగర్‌కు చెందిన పప్పు రాజేశ్వరి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆమె 'మిద్దెతోట' విశేషాలు 'ప్రభాతవార్త'తో పంచుకున్నారు. వ్యవసాయ, చేనేత నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన రాజేశ్వరికి చిన్నతనం నుంచే మొక్కల పెంపకమంటే ప్రాణం. 40 ఏళ్లకు పైగా అనుభవంతో.. ప్రస్తుతం తన ఇంటి రెండో అంతస్తుపై డ్రాగన్ ఫ్రూట్, ప్యాషన్ ఫ్రూట్, మస్క్ మెలన్, కక్రి మెలోన్, జామ వంటి వైవిధ్యమైన పండ్లతో పాటు ఇంటికి సరిపడా కూరగాయలు, పూల మొక్కలను సాగు చేస్తున్నారు. బియ్యం కడిగిన నీరు, కూరగాయల తొక్కలు, గొర్రె పెంట వంటి ప్రకృతిసిద్ధమైన ఎరువులతోనే ఆమె మంచి దిగుబడులు సాధిస్తున్నారు.

### బొకేలు వద్దు.. మొక్కలే ముద్దు!

శుభకార్యాలకు వెళ్లేటప్పుడు పూలగుచ్ఛాలు ఇస్తే రెండు రోజుల్లో ఎండిపోతాయని, అదే ఒక మొక్కను కానుకగా ఇస్తే అది ఎన్నాళ్లో నిలిచి ఉండి ఫలాలను ఇస్తుందని రాజేశ్వరి అంటారు. ఇందుకోసం తన తోటలోని మొక్కల కట్టింగ్స్ ద్వారా కొత్త మొక్కలను తయారు చేసి, బంధుమిత్రుల పుట్టినరోజులు, నూతన సంవత్సర వేడుకలకు బహుమతులుగా ఇస్తూ సరికొత్త సంస్కృతికి శ్రీకారం చుట్టారు. గతేడాది యూట్యూబ్ ద్వారా 'ఎన్‌జి గ్రూప్'లో చేరిన తర్వాత తోటి మిద్దెతోటదారులతో విత్తనాలు, మొక్కల మార్పిడి చేసుకుంటున్నారు.

### ఇల్లే ఒక పాఠశాల....

ఈ తోట పనుల్లో ఆమె భర్త, టీడీపీ రాష్ట్ర పార్టీ పరిశీలకులు పప్పు రాజారావు (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీవర్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్) నిరంతరం అండగా నిలుస్తూ నీరు పెట్టడం, కలుపు తీయడం వంటి పనులు చూసుకుంటారు. ఇంటిలోని మనుమలు, మనుమరాళ్లు సైతం ఈ తోటపనుల్లో ఉత్సాహంగా పాల్గొంటూ వానపాములు, వేరుపురుగుల గురించి తెలుసుకుంటున్నారు. మొక్కల పెంపకంపై ఉన్న అపోహలను తొలగించేందుకు రాజేశ్వరి ఒక సమూహంగా ఏర్పడి.. ఇంట్లో పాడైపోయిన ప్లాస్టిక్ డబ్బాల్లోనే సులువుగా కూరగాయలు ఎలా పెంచాలో ఇతరులకు నేర్పిస్తూ, ఉచితంగా విత్తనాలు పంపిణీ చేస్తున్నారు.

### ఆరోగ్యానికి మేలైన వ్యాయామం!

"మనం ఆరోగ్యంగా ఉండాలంటే మన ఇంటి ఆవరణలోనో, మేడపైనో ఎంతో కొంత స్థలంలో కూరగాయలు పండించుకోవాలి. దీనివల్ల రసాయనాలు లేని శుభ్రమైన కూరగాయలతో పాటు, ఆరోగ్యకర మైన గాలి లభిస్తుంది. తోటలో చేసే పనులు ఒంటికి మంచి వ్యాయామాన్ని, మనసుకు ఎనలేని ఉత్సాహాన్ని ఇస్తాయని పప్పు రాజేశ్వరి, మిద్దెతోట పెంపకందారు, గాజువాక తెలిపారు.

## ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు కార్యక్రమంలో 38 అర్జీల స్వీకరణ

ఆనందపురం, జూన్ 5, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఒక నెల- ఒక నియోజకవర్గం- నాలుగు పర్యటనలు కార్యక్రమంలో భాగంగా మూడో శుక్రవారం ఆనందపురం మండల ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి రెవెన్యూ శాఖకు సంబంధించిన 34 అర్జీలు, ఇతర శాఖలకు సంబంధించిన 4 అర్జీలు అందగా, మొత్తం 38 అర్జీలు స్వీకరించబడినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు, వినతిపత్రాలను అధికారులకు నేరుగా అందజేసి పరిష్కారం కోరారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వరనాయుడు, ఆనందపురం, భీమిలి, పద్మనాభం తహాశీల్దార్లు, ఎంపీడీవోలు తదితర అధికారులు పాల్గొన్నారు. స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## 11వ వార్డులో మంచినీటి బోరును ప్రారంభించిన టీడీపీ శ్రేణులు

ఆరిలోవ, జూన్ 5, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 11వ వార్డు ప్రియదర్శిని కోలనీలో శుక్రవారం వార్డ్ అధ్యక్షుడు ముగద రాజారావు, ఇంచార్జ్ రాగతి అచ్యుత్ రావు, వార్డు నాయకులు కాకి గంగరాజు చేతులు మీదుగా "మంచినీరు బోరు" ప్రారంభించారు. కోలనీ మహిళలు మంచినీటి సమస్య తీర్చినందుకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబుకు, వార్డు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ శేఖరు, బిజెపి నాయకులు మదుపాడ సన్యాసిరావు, ఎం.అప్పారావు, పేపర్ నాయుడు, లింగం సత్యనారాయణ, బోయి శ్రీను, కొల్లి ఎర్రాజీరావు తదితరులు పాల్గొన్నారు,

## పర్యావరణం- ఆరోగ్య హితం కోసం సైకిల్

### తిరుగు ప్రయాణంలోనూ సైకిల్ పై సీఎం చంద్రబాబు

విశాఖపట్నం, జూన్ 05 ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు తన తిరుగు ప్రయాణంలోనూ సైకిల్ పై హెలిపాడ్ వరకూ ప్రయాణించారు. నోవోటెల్ హోటల్ నుంచి బీచ్ రోడ్డు మీదుగా వైఎంసీఏ, వుడా పార్కు సర్కిల్, పోలమాంబ గుడి మీదుగా ఏయూలోని ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్ దగ్గర ఏర్పాటు చేసిన హెలిపాడ్‌కు సైకిల్‌పై ప్రయాణించారు. 5.5 కిలో మీటర్ల దూరాన్ని 17 నిమిషాల్లో సీఎం చేరుకున్నారు. దారిలో ప్రజలకు అభివాదం చేసుకుంటూ ముఖ్యమంత్రి ముందుకు సాగారు. పర్యావరణ హితంతో పాటు వ్యక్తిగత ఆరోగ్యం కోసం సైకిల్ వినియోగించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. విశాఖ సుందరమైన నగరమని.. ఇలాంటి నగరంలో సైకిల్ పై ప్రయాణించటం మరింత ఆహ్లాదం కలిగిస్తుందని సీఎం పేర్కొన్నారు. విశాఖలో సైకిల్ పాత్ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామని సీఎం వివరించారు. కాలుష్య రహితంగా మన రాష్ట్రాన్ని తయారు చేసేందుకు ఉద్దేశించిన నెట్ జీరో కార్యక్రమానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. ఏ కార్యక్రమం ప్రారంభించినా విశాఖ వాసులు విజయవంతం చేస్తారని .. వివిధ సందర్భాల్లో నగర వాసులు తనకు అండగా నిలబడ్డారని సీఎం అన్నారు. విశాఖకు మరిన్ని పెట్టుబడులు తీసుకురావటం ద్వారా రుణం తీర్చుకుంటానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విశాఖను నాలెడ్జ్ హబ్ గా చేయాలని ప్రయత్నిస్తుంటే కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని వచ్చే రోజుల్లో అనేక అవకాశాలకు విశాఖ కేంద్రం అవుతుందని సీఎం అన్నారు. వివిధ ప్రాజెక్టులతో సమీప భవిష్యత్తులోనే అనేక అవకాశాల కేంద్రంగా విశాఖ రూపుదిద్దు కుంటుందన్నారు. త్వరలోనే పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి విశాఖకు గోదావరి నీళ్లు తీసుకువస్తామని అన్నారు. విశాఖను మరింత సుందరంగా తీర్చిదిద్దటంతో పాటు సంపద సృష్టికి కేంద్రంగా మారుస్తామన్నారు.

## విశాఖపట్నం పోర్ట్‌లో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 05 ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవం–2026ను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ ఉత్సాహభరితంగా, పర్యావరణ పరిరక్షణ పట్ల తన నిబద్ధతను చాటుతూ నిర్వహించింది. ఈ సందర్భంగా పోర్టు యాజమాన్యం పోర్టు ప్రాంగణంలోని ఫైర్ ఆఫీస్ ప్రాంతంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోర్ట్ చైర్‌పర్సన్ జె.ఎస్. బింద్రా, ఐఆర్‌టీఎస్, మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ, మొక్కల పెంపకం అనేది ఒక నిరంతర ప్రక్రియ అని, దానిని ఒకే రోజుకు పరిమితం చేయరాదని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు పోర్ట్ కట్టుబడి ఉందని, ఈ ఏడాది 8 లక్షల మొక్కలను నాటే లక్ష్యంతో విస్తృత స్థాయి హరిత కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య విజిలెన్స్ అధికారి శ్రీ టి. అరుణ్ ప్రసాద్, ఐఈఎస్, విభాగాధిపతులు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, ఇతర భాగస్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని పర్యావరణ పరిరక్షణ, సుస్థిర అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ నగరంలోని వివిధ ప్రభుత్వ సంస్థలకు, అలాగే పోర్ట్ స్టేడియం, బీచ్ రోడ్ మరియు ఇతర ప్రధాన ప్రజా ప్రదేశాల్లో ప్రజలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసింది. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ అవగాహన పెంపొందించడంతో పాటు హరిత కార్యక్రమాలను ప్రోత్సహించింది.

## అభివృద్ధి పేరుతో పర్యావరణాన్ని నాశనం చేయొద్దు

### సిపిఐ డిమాండ్

ఆరిలోవ, జూన్ 5, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న నేపథ్యంలో విశాఖ నగరంలో రాష్ట్ర ప్రభుత్వమే పర్యావరణాన్ని నాశనం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ జె వి సత్యనారాయణమూర్తి విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ముడసర్లోవ రిజర్వాయర్ ఎదురుగా ఆధానీ, ఎయిర్టెల్ ప్రైవేట్ సంస్థలకు కేటాయించిన సింహాచలం దేవస్థానంనకు చెందిన 160 ఎకరాలు భూమిని తక్షణమే రద్దు చేసి పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఆ భూమి వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసనలో పాల్గొని సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో వాయు, ధూళి కాలుష్యం బాగా పెరిగిందని, ప్రభుత్వం సంస్థలు నివేదిక ఇచ్చాయని వాయు కాలుష్యానికి విశాఖ నగరం ప్రధాన కేంద్రం అయ్యిందన్నారు. నగరాన్ని కాలుష్య కోరల నుండి కాపాడే విధానాలు ప్రభుత్వం వద్ద ఏమి లేవని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖలోను, ఉత్తరాంధ్ర లోను అభివృద్ధి పేరుతో ప్రభుత్వం భూములు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి పర్యావరణ విధ్వంసం సృష్టిస్తు లక్షలాది ఉద్యోగాలు వస్తాయని రసాయిన పరిశ్రమలు అన్నిటిని ఉత్తరాంధ్రలోనే నెలకొల్పుతున్నారని అన్నారు. డేటా సెంటర్లు పేరుతో ఆధానీ, గూగుల్, ఎయిర్టెల్, రిలియన్స్ తదితర సంస్థలకు కేటాయిస్తున్న భూములలో విధ్వంసం సృష్టిస్తూ విశాఖ నగరానికి తీవ్రంగా నష్టం కులుగుతున్నదన్నారు. తక్షణమే డేటా సెంటర్ కి కేటాయించిన సింహాచలం దేవస్థానంకు చెందిన 160 ఎకరాలు భూములు అన్ని అనుమతులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె రహిమాన్, ఏపీ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఎ విమల, రాష్ట్ర సమితి సభ్యుడు ఎం పైడిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ నాగభూషణరావు, ఆర్.శ్రీనివాసరావు పార్టీ నాయకులు ఎ దేముదమ్మ మస్తాన్ భీభీ, బి. పుష్పలత, యు. నాగరాజు, వై రాంబాబు, పి గోవింద్, కె లక్ష్మణరావు, ఎం శ్రీనివాసరావు ఈ అప్పలరాజు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన బాధ్యత: ప్రభుత్వ విప్ గణబాబు

విశాఖపట్నం, జూన్ 5, ప్రభాతవార్త



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పర్యావరణ పరిరక్షణపై ఒక వినూత్న కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారు. కాలుష్య నివారణే ధ్యేయంగా, సమాజంలో పర్యావరణ స్పృహ పెంచేందుకు ఆయన తన నివాసం నుండి కొత్తపాలెంలోని పార్క్ వరకు సైకిల్‌పై ప్రయాణించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రకృతి స్ఫూర్తితో.. వాతావరణం కోసం.. మన భవిష్యత్తు కోసం) అనే నినాదంతో ముందుకు సాగుతున్న నేపథ్యంలో, 89వ వార్డు కొత్తపాలెం పార్క్‌లో జీవీఎంసీ హార్టికల్చర్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వయంగా మొక్కలు నాటారు. ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ విశాఖ నగరంలో వాహన కాలుష్యం రోజురోజుకూ పెరిగిపోతోం దని, దాన్ని అరికట్టడానికి సైకిల్ తొక్కే అలవాటును ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. సైక్లింగ్ ద్వారా అటు ఆరోగ్యం, ఇటు పర్యావరణం రెండూ సురక్షితంగా ఉంటాయన్నారు. విశాఖకు కొండలు, సముద్రం వంటి అద్భుతమైన సహజ వనరులు ఉన్నాయని, పచ్చదనం ప్రజలకు ఆహ్లాదాన్ని ఇస్తుందని చెప్పారు. కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా భారతదేశం అంతా పచ్చగా మారాలన్నదే మన లక్ష్యం కావాల న్నారు. కొత్తపాలెం పార్క్‌లో చేపట్టిన ఈ ప్లాంటేషన్ కార్యక్రమం కేవలం ఒక్క రోజుతో ముగిసేది కాదని, ఇదొక నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ హేమావతి, జీవీఎంసీ హార్టికల్చర్ అధికారులు పల్లవి, పూజిత, ఎపిడి చిరంజీవి, మాజీ కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, వార్డు నాయకులు బొడ్డేటి విజయ్, సత్తిరాజు, దాడి రమేష్ నాయుడు, దాడి సురేష్, ఎలమంచిలి ప్రసాద్ మరియు సచివాలయం సిబ్బంది, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో షిరిడీ సాయిబాబా, పార్వతమ్మ ఆలయాల వార్షికోత్సవం

పద్మనాభం, జూన్ 5, ప్రభాతవార్త



పద్మనాభం జంక్షనులో వేంచేసియున్న షిరిడీ సాయిబాబా, పార్వతమ్మల ఆలయాల 23వ వార్షికోత్సవంను ఆలయాల ధర్మకర్త మొకర అన్నమయ్య ఆధ్వర్యంలో శుక్రవారం భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అన్నమయ్య దంపతులు సాయిబాబా, పర్వతమ్మలకు విశేష పూజలు చేసారు. అనంతరం భక్తులు సాయిబాబా, పార్వతమ్మలను దర్శించుకొని పూజలు చేసారు. మొదటి నుండి కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమంను ఈ ఏడాది కూడా సుమారు నాలుగు వేల మందికి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కె రమణ, సింహాచలం దేవస్థానం ట్రస్ట్ సభ్యులు దామోదరరావు, నాయకులు కంటుబోతు ఎర్రనాయుడు, తాలాడ పద్మనాభం పాల్గొన్నారు.

## కెజీహెచ్‌కు బేయర్ 50 మిరేనా వైద్య పరికరాల అందజేత

### బేయర్ సంస్థను అభినందించిన కెజీహెచ్ చీఫ్ డాక్టర్ వాణి

విశాఖపట్నం జూన్ 5,ప్రభాతవార్త



నడి వయసు స్త్రీల ఋతుక్రమ సమయంలో అధిక రక్త స్రవాన్ని నిరోధించడం, గర్భ సంచి తొలగింపు ఆపరేషన్లను నివారిచడంలో ఉపయోగ పడే 50 మిరేనా కీలక వైద్య పరికరాలను బేయర్ సంస్థ శుక్రవారం కెజీహెచ్ గైనిక్ విభాగానికి విరాళంగా అందజేసింది. ప్రెజర్వు ది ఉటరస్ కాంపెయిన్ ఎల్ఎన్‌జిఐయుఎస్ పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా రెండు లక్షలు విలువ చేసే 50 మీరేనా పరికరాలను బేయర్ సంస్థ ఆసుపత్రి కి అందజేసినట్టు కెజీహెచ్ గైనిక్ వైద్య విభాగాధిపతి డాక్టర్ జీ.సౌమిని తెలిపారు.40 నుంచి 50 ఏళ్ల నడి వయసు లో ఎక్కువ మంది స్త్రీలుబుతుక్రమ సమయంలో అధిక రక్త స్రవం భాధ భరించలేక గర్భసంచి తొలగిపు ఆపరేషన్‌లకు మొగ్గుచూపడం పరిపాటి గా మారిందని, అలాటి సందర్భంల్లో గర్భ సంచి తొలగింపు (హిస్టక్టమీ) ఆపరేషన్ ను 90 శాతంమేరకు అవసరం లేకుండా ఈ మీరేనా పరికరం స్త్రీల సమస్యలకు మంచి ఉపశమనం గా ఉపయోగ పడుతుందని డాక్టర్ సౌమిని చెప్పారు ఈ సందర్భంగా ఆసుపత్రికి వైద్య పరికరాలు ను ఉచితంగా అందజేసిన బేయర్ సంస్థ బిజినెస్ మేనేజర్ సుభోజిత్ ను కెజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వాణి అభినందించారు.

## మత్స్య ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానం.. ఆంధ్రప్రదేశ్

### విశాఖలో జాతీయ ఫిషరీస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు ఉత్తరాంధ్రకు వరం -రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు -కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు రూ.72 కోట్ల కేటాయింపుపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి

విశాఖపట్నం, జూన్ 5 ప్రభాతవార్త



మత్స్య సంపద ఉత్పత్తిలో దేశంలో రెండో స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్‌ను తొలి స్థానంలో నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్థక, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. విశాఖపట్నంలో జాతీయ సముద్ర ఆహార ఎగుమతుల వర్క్ షాప్ లో పాల్గొన్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, తెలిపారు,విశాఖలో జాతీయ ఫిషరీస్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యాలయం ద్వారా మత్స్యకారులు, ఆక్వా రైతులు, ఎగుమతిదారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని 15 రోజుల్లో కేటాయిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడంశుభపరిణామమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మత్స్య రంగాన్ని మరింత బలోపేతం చేసే చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం రూ.72 కోట్లు మంజూరు చేయడం సంతోషకరమన్నారు. ఈ నిధులతో హార్బర్‌లో ఆధునిక సౌకర్యాలు కల్పించి మత్స్యకారులకు మెరుగైన మౌలిక వసతులు అందించనున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ఆక్వా రంగాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఉత్పత్తి నుంచి మార్కెటింగ్ వరకు రైతులు, మత్స్యకారులకు పూర్తి సహకారం అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. మత్స్య, ఆక్వా రంగాల అభివృద్ధి ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరింత బలం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆక్వా రంగ అభివృద్ధికి కేంద్రం చేపట్టే కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు.

## పర్యావరణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

అగనంపూడి ప్రభాత వార్త



పర్యావరణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 85వ టిడిపి అధ్యక్షులు కర్రి దశంద్ర అన్నారు. పర్యావరణ దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెట్రోల్ డీజిల్ తగ్గించాలని ఒకరోజు సైకిల్ పర్యటించిన ఆదేశాలకు అనుగుణ వార్డులో సైకిల్ పై పర్యటించారు. అగనంపూడి హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ గోపికృష్ణ తో కలిసి మొక్కలు నాటారు. సందర్భంగా డాక్టర్ గోపికృష్ణ మాట్లాడుతూ నేడు ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుం దని పచ్చదనం పెరిగితే ఉష్ణోగ్రతలు తగ్గడం ప్రజలకు ఉపయోగకరంగ ఉంటుందన్నారు. రమేష్, అండి బోయిన మంగరాజు, చందు రమేష్, నాగరాజు, కర్నశీ అప్పారావు, తలారి శ్రీనివాసరావు, సాలపు బుచ్చిబాబు, పాల్గొన్నారు.

26skl13:26skl13.qxd 05-06-2026 23:01 Page 1



# శ్రీ రామ ఐటిఐలో మొక్కలు నాటే కార్యక్రమం

**రాజాం, జూన్ 5, ప్రభాతవార్త:**



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పొందూరు శ్రీరామ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు పర్యావరణ విషయంపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో మరిన్ని మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై ఉందని తెలియజేశారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పొన్నాడ చిన్నబాబు, ఇన్‌స్ట్రక్చర్ కుప్పిలి అన్నారావు, శివకుమార్, గిరి కుమార్, ఆఫీస్ అకౌంటెంట్ సంతోషి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత



**రాజాం, జూన్ 5, ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వామ్యం కావాలని పెరుమాలి గ్రామ సర్పంచ్ ప్రతినిధి అప్పల నరసింహరాజు (అప్పచ్చి) అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వ్యవస్థాపక అధ్యక్షుడు రోటేరియన్ సప్పటి వసంతరావు, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెరుమాలి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం వైద్యాధికారి డాక్టర్ ఎస్.వెంకటేష్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా రోటేరియన్ వసంతరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆర్భాటాలకు పోకుండా తమ పుట్టినరోజు, పెళ్లి రోజు వంటి కార్యక్రమాల సమయంలో మొక్కలు నాటడం ద్వారా భూతాపం నియంత్రణకు తోడ్పడి, భావితరాల మనుగడను కాపాడగలమని అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న జగన్నాథవలస సర్పంచ్ ప్రతినిధి జి.వెంకటరావును, ముఖ్య అతిథి అప్పచ్చిలను ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో వైద్యాధికారులు డాక్టర్ మనోజ్ఞ రమణి, డాక్టర్ శ్రీనివాస్ చేతుల మీదుగా వసంతరావు సత్కరించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్థులు, గ్రామ అధికారులు పాల్గొన్నారు.

# నేడు కడకెల్ల ఫీడర్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

**వీరఘట్టం, జూన్ 5 ప్రభాతవార్త**

11 కేవీ కడకెల్ల ఫీడర్ నందు ట్రాన్స్‌ఫార్మర్ నిర్వహణ, చెట్లు తొలగించుట మరియు ఇతర పనుల నిమిత్తం కడకెళ్ళ ఫీడర్ పరిధిలో పనులు చేయుట వలన ఈ నెల ఆరో తేదీ ఉదయం 8 నుండి రెండు గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విష్ణుమూర్తి శుక్రవారం విలేకరులకు తెలిపారు. దీని పరిధిలో ఉన్న నడుకూరు, కిమ్మి , చిట్టిపులివలస, విక్రంపురం, కంబరవలస, కంబర, నడిమికెల్ల, కడకెళ్ళ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడుతుందన్నారు.

**బిటివాడ ఫీడర్ నందు కూడా...**

బిటివాడ ఫీడర్ నందు కూడా శనివారం చిదిమి, యు.వెంకంపేట, రేగులపాడు, కత్తుల కవిటి, కె.ఇచ్ఛాపురం, ఎం.రాజపురం, తూడి, పాలమెట్ట, గంగంపేట, హుస్సేన్‌పురం, కొంచ గ్రామాలకు కూడా విద్యుత్‌కు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ విష్ణుమూర్తి తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వాములు కండి

## టిడిపి ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**వీరఘట్టం, జూన్ 5 ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణకు అందరూ భాగస్వా ములు కావాలని, ఇది ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు మోజూరు తేజోవతి, పాలకొండ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పడాల భూదేవిలు అన్నారు. శుక్రవారం మండల కేంద్రం వీరఘట్టంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైకిల్ ర్యాలీని నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. మండుటెండని కూడా లెక్క చేయకుండా వీరిద్దరూ కాసేపు సైకిల్ తొక్కి అందర్నీ ఉత్సహ పరిచారు. అనంతరం మన గ్రోమోర్ సెంటర్ నుండి అంబేద్కర్ జంక్షన్ వరకు పర్యావరణంపై నినాదాలు చేసుకుంటూ ర్యాలీగా వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలుష్య రహిత సమాజ స్థాపనకు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి పర్యావరణంపై నినాదాలు చేస్తూ ప్రజలని చైతన్యవంతులని చేశారు. పాలకొండ ఇన్‌చార్జ్ పడాల భూదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సాసుబిల్లి వెంకటరమణ (బుజ్జి), వీరఘట్టం పట్టణ శాఖ అధ్యక్షులు పప్పల మహేష్, పాలకొండ నగర పంచాయతీ పట్టణ శాఖ అధ్యక్షులు గుమ్మడి సింహాద్రి, గేదెల గజేంద్రనాయుడు, తమరాపు అప్పలనాయుడు, ఏఎంసీ డైరెక్టర్ కొప్పర సుహాసిని, పోరెడ్డి వెంకట నాయుడు, సాదు నారాయణరావు, పక్కి రవి, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి



**వీరఘట్టం, జూన్ 5 , ప్రభాతవార్త:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంఈఓ డి.గౌరునాయుడు అన్నారు. శుక్రవారం వీరఘట్టం బాలికోన్నత పాఠశాల, రేగులపాడులోని కేజీబీవీ పాఠశాలల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి పాఠశాల మొక్కలతో, పచ్చదనంతో చూడముచ్చటగా ఉండాలని ఇందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ పాఠశాలల్లో అనంత అరణ్య క్రమంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఎనఆరఈజీఎస్ ఏపీవో జి.సత్యం నాయుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఈసీ ప్రధానోపాధ్యాయులు, ఎస్.ఓ, ఉపాధ్యాయులు, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, పాఠశాలల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారు కాలనీలో పలు సమస్యలు పరిష్కరించిన కమిషనర్

**రాజాం, జూన్ 5, ప్రభాతవార్త**



రాజాం మున్సిపాలిటీ పరిధిలో అమ్మవారి కాలనీలో చేతి పంపు బోరు ప్లాట్‌ఫారం ఏర్పాటు చేయాలని తెల్పగా వెంటనే స్పందించి బోర్ చుట్టూ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అదేవిధంగా సాయిబాబా మందిరం వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగక సమస్యను తెలుపగా వెంటనే స్పందించి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. అలాగే పారిశుద్ధ్యం సమస్య లోపించడంతో సంబంధించిన సూపర్వైజర్ భాను ప్రకాష్‌కు విషయాన్ని తెలిపి సమస్యను పరిష్కరించే దిశగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు ఏఈ, సూపర్వైజర్లు స్థానికులు ఉన్నారు.

# మలేరియా జ్వరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు



**సీతంపేట, జూన్ 5 ప్రభాతవార్త**

మండలంలో మలేరియా జ్వరాలు నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా మలేరియా నివారణ అధికారి సత్యనారాయణ స్పష్టం చేశారు. శుక్రవారం సీతంపేట ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. మలేరియా జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలను ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ బి.శ్రీనివాసరావును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే 195 గ్రామాలలో మలేరియా దోమల నివారణకు ఐఆరఎస్ పిచికారి చేయడం జరిగిందన్నారు. రెండో విడత మిగిలిన గ్రామాలను ఐఆరఎస్ పిచికారి చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహన్‌రావు పాల్గొన్నారు.



**పెద్ద శ్రీరాంపురం రైతు సేవ కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు మాదిన రామారావు 50% రాయితీపై కట్టెజనము విత్తనాలు రైతులకు పంపిణీ చెయ్యడం జరిగింది. హార్టికల్చర్ ఆఫీసర్ గంగరాజు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.**

**- ప్రభాతవార్త-కంచిలి**

# ప్రజాదర్బార్‌తో సమస్యలు పరిష్కారం

## -ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన

**ఆమదాలవలస, జూన్ 5 (ప్రభాతవార్త)**



ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఇండస్ట్రియట్ ఏరియా ఎమ్మెల్యే క్యాంప్ విజన్ ఆఫీస్ శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు. ప్రజల నుండి వచ్చిన పలు వినతులు తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులతో వెంటనే మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు మొదలవలస రమేష్, రాష్ట్ర కార్యంగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని సుజాత, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తమ్మినేని గీత, మాజీ వైస్ చైర్మన్ కె.వి.రాజ్యలక్ష్మి, పట్టణ పార్టీ అధ్యక్షులు సంపదరావు మురళీధర్, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, నాగళ్ళ మురళీధర్, కూన ఆంజనేయులు, బగాది భాస్కరరావు, టిడిపి నాయకులు, క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**జలుమరు, జూన్ 5 ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతతో కూడుకోవాలని జలుమూరు కేజీబీవీ ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా స్కూల్ ఆవరణలో ఆమె మొక్కలను నాటుతూ ఈ విషయంలో అత్యంత బాధ్యతతో వ్యవహరించాలన్నారు. మొక్కలు నాటటం అనేది బాల్యం నుంచి నేర్పాలని సూచించారు. పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు ప్రాధాన్యతను చక్కగా తెలిపారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో తొమ్మిదేళ్ల బాలుడు మృతి

**రాజాం, జూన్ 5 ప్రభాతవార్త:**

రాజాం ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం, చీపురుపల్లి మండలానికి చెందిన రాజు అనే 9 ఏళ్ల బాలుడు క్యాన్సర్ పిక్కలు శస్త్రచికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఈఎన్‌టి, మత్తు డాక్టర్లు ఇరువురులు కలిపి బాలుడికి 12 వేలు రూపాయలు అదనంగా తీసుకుని వైద్యం చేశారు. అయితే ఆపరేషన్ సమయంలో మత్తు ఎక్కువ అయిందో లేకా మరో కారణంగా ఆఖరి క్షణంలో శ్రీకాకుళం ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం బాలుడు మృతి చెందగా వైద్యుల నిర్లక్ష్యమంటూ తల్లిదండ్రులు హాస్పిటల్ వద్ద బైఠాయించి న్యాయం చేయాలని డిమాండ్ చేయడంతో అక్కడి నుంచి వైద్యులు రాత్రి 8 గంటలకు సెటిల్మెంట్లు కాగా ముందస్తుగా ఐదు లక్షలు ఇచ్చి ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తుంది. దీంతో రాజాం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న డాక్టర్ హరిబాబును కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లుగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ పద్మశ్రీ రాణి తెలిపారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సైకిల్ యాత్ర

**ఇచ్ఛాపురం, జూన్ 5 ప్రభాతవార్త:**



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ముఖ్యమంత్రి మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధిలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కాళ్ళ జైదేవ్ ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మరియు పర్యావరణ ప్రేమికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సైకిల్ యాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కాళ్ళ జైదేవ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వాహనాల వినియోగాన్ని తగ్గించి, సాధ్యమైనంత వరకు సైకిళ్లు ఉపయోగించడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు.అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పరిశుభ్రమైన మరియు హరితమయమైన ఇచ్ఛాపురం నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సైకిల్ యాత్ర విజయవంతం కావడానికి సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు నర్తు అప్పారావు, పిట్ట శివ, కొరికాన ధర్మ, బచ్చు శంకర్, కాళ్ళ శివ, సుభాష్ రౌలో తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు ఏఐ ఆధారిత శిక్షణ



**ఇచ్ఛాపురం, జూన్ 5 ప్రభాతవార్త:**

మున్సిపల్ బాలికొన్నత పాఠశాలలో ఏ ఐ ఆధారిత శిక్షణ ఇచ్చారు. ఇచ్ఛాపురం ఐ సి డి ఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ప్రోజెక్టు ఆఫీసర్ ఎం.రాజేశ్వరి శిక్షణ ఇచ్చారు. నవ చేతన యాప్‌పై అంగన్వాడీ కార్యకర్తలకు ట్రైనింగ్ అందించారు. 0-6 ఏళ్ల పిల్లలకు ఐదు అభివృద్ధులకు సంబంధించి పిల్లలకు స్క్రీనింగ్ చేయాలని, మొబైల్ యాప్ ద్వారా నవ చేతన అనే మొబైల్ యాప్‌ను ప్రారంభించడం జరుగుతుందని వివరించారు. ఈ నెల 9 వరకు విడతల వారీగా శిక్షణ ఇస్తామని చెప్పారు.

# పర్యావరణ రక్షణ అందరి బాధ్యత : ఎమ్మెల్యే కూన

**ఆముదాలవలస, జూన్ 5, (ప్రభాతవార్త) :**



పర్యావరణాన్ని పరిరక్షించడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం 22వ వార్డు లక్ష్మడిపేట చెరువులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవికుమార్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మీద వాతావరణంలో పెను మార్పులు సంభవించడం వల్ల మనిషి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. భారతదేశ అత్యధిక జనాభా కలిగిన దేశమని, కాబట్టి ప్రతి ఒక్కరు దేశం పట్ల కనీస బాధ్యత కలిగి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మొక్కలు నాటడం, ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణపై ప్రజలకు దిశ నిర్దేశం చేయాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని, కాలుష్య రహిత సమాజ స్థాపనకు అందరం నడుం బిగించాలని ప్రజలకు కోరారు. రాష్ట్రకాలింగా కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, పిఎసిఎస్ అధ్యక్షులు సిమ్మ మాధవి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనితి విజయలక్ష్మి భాయ్, నాగళ్ళ మురళీధర్, కూన ఆంజనేయులు, గురుగుబెల్లి నాగేశ్వరరావు, కూన అప్పలనాయుడు, పప్పల కృష్ణారావు, బగాది భాస్కరరావు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీమంత్రి లక్ష్మణదాసు 112వ జయంతి



**పాతపట్నం, జూన్ 5, ప్రభాతవార్త :**

స్థానిక శాఖా గ్రంథాలయంలో రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి లుకలాపు లక్ష్మణదాసు 112వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గోరుశెట్టి వెంకటరమణ, ముడిదాన వెంకటరమణమూర్తి హాజరై లక్ష్మణదాసు చిత్రపటానికి జాతీయ నూలు పోగులు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణదాసు చేసిన సేవలను వారు కొనియాడారు. శ్రీకాకుళం జిల్లా రాజకీయ చరిత్రలో ఆయన విశిష్ట స్థానాన్ని సంపాదించారని, ఆయన సేవలను చిరస్థాయిగా నిలిపేందుకు శ్రీకాకుళం జిల్లాలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం.సింహాచలం, ఎం.రాజు, గోరుశెట్టి మిన్నారావు, కొండక లోకేష్, వైకుంఠరావు, గుమ్మడి అప్పారావు, గరికపాటి అప్పారావు, గరికపాటి సాదురావు, గ్రంథాలయ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త



# అవయవదానంతో అమరజీవిగా పుండరీ కాంక్షయ్య

**బూర్జ, జూన్ 5, ప్రభాతవార్త :**



మండల కేంద్రమైన బూర్జ గ్రామానికి చెందిన సూరి పుండరీకాంక్షయ్య (44) ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబానికి చెందిన వ్యక్తి. కానీ ఈరోజు ఎంతోమందికి ఆదర్శవంతంగా నిలిచారు. అతను ఒక సాధారణ ఆటో డ్రైవర్‌గా తన జీవనం సాగిస్తున్న కుటుంబంలో మూడు సంవత్సరాల క్రితం ఆకస్మాత్తుగా తన ఆరోగ్యంలో మార్పు వచ్చి రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. అక్కడినుంచి డయాలసిస్ మీద ఆధారపడి అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో కొంతమంది శ్రేయోభిలాషుల ద్వారా తెలుసుకొని "ఆంధ్రప్రదేశ్ జీవన్ దాన" కిడ్నీ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. ఆ సమయంలోనే అతనికి వచ్చిన ఆలోచనే అవయవ దానం మీద అవగాహన. ఈరోజు నాకు ఒక అవయవం అవసరం వచ్చింది. దానికోసం నేను వెతుకులాడుతున్నాను కదా ఇలానే నాలాంటి వాళ్ళు ఈ సమాజంలో ఎంతోమంది అవయవాల కోసం ఎదురు చూస్తుంటారని ఒక మంచి ఆలోచన చేసి నేను అవయవాన్ని తీసుకోవడమే కాకుండా నా తదనంతరం కూడా నా వయవాలు కూడా ఎవరికైనా ఉపయోగపడాలి అని ఒక గొప్ప నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రకంగా ఒక సాధారణ కుటుంబం నుంచి అంత గొప్ప నిర్ణయం తీసుకున్నందుకుగాను ఆసుపత్రి యాజమాన్యం ఆ పార్థివ దేహానికి జీవన్దాన్ సర్టిఫికెట్ను అందించి ,ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా సత్కరించారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు ఇదొక స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం అని భావించి ఘన నివాళిగా రాగోలు ఆసుపత్రి నుండి బూర్జ గ్రామం వారి స్వగృహం వరకు భారీగా బైక్ ర్యాలీ నిర్వహించి, జేజేలు పలికి ఆ భౌతికకాయాన్ని తరలించారు. కార్యక్రమంలో గ్రామంలో ఉన్నటువంటి పెద్దలు చిన్నలు, బంధువులు స్నేహితులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్



**సంతబొమ్మాళి, జూన్ 5, ప్రభాతవార్త:**

ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రెండేళ్లుగా ప్రజలను మోసగించిన వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ వైఎసఆర్సిపి నాయకులు నినాదాలు చేశారు. మండల కేంద్రం సంతబొమ్మాళి బస్టాండ్ కూడలి వద్ద చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం వైఎసఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పేరాడ తిలక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వెన్నుపోటు చంద్రబాబు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీగా వస్తున్న వైఎసఆర్సిపి నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. రోప్ సహాయంతో ర్యాలీ ముందుకు వెళ్లకుండా పోలీసులు ప్రయత్నించగా వైఎసఆర్సిపి శ్రేణులు తోసుకుంటూ ముందుకు సాగారు. చంద్రబాబు రాక్షస పాలన నశించాలని పోలీసులు దౌర్జన్యం నశించాలంటూ ర్యాలీని ముందుకు సాగి స్థానిక బస్టాండ్ వద్ద ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను, టిడిపి మేనిఫెస్టో కాపీలను చించి వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి పాల వసంత రెడ్డి, వైఎసఆర్సిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ పి.రవి కుమార్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్ రెడ్డి, వైఎసఆర్సిపి నాయకులు నక్క భీమారావు, మార్పు నాగభూషణరావు, సురాడ రాజారావు, అంగ మల్లేష్, , దుక్క భూషణ్ రెడ్డి , మార్పు అశోక్ చక్రవర్తి, శ్రీరంగం వీరస్వామి, , తదితరులు ఉన్నారు.

# ఎన్‌జేకే ప్రీమియర్ లీగ్‌లో ఛాంపియన్‌గా సీతంపేట జట్టు

**సీతంపేట, జూన్ 5, ప్రభాతవార్త :**



ఎన్‌జేకే ప్రీమియర్ లీగ్‌లో క్రికెట్ ఛాంపియన్‌గా సీతంపేట జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. మొదట బహుమతిగా 50 వేల రూపాయలు చెక్కును స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి కోఆర్డినేటర్ ఇమరక పవన్, కర్నాన అప్పలనాయుడు మార్కెట్ కమిటీ చైర్మన్ సంధ్యారాణి , తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : కూన



**బూర్జ, జూన్ 5 ప్రభాతవార్త**

డ్వాక్రా మహిళా సంఘాల అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తూ ప్రభుత్వం వారికి నిరంతరం అండగా నిలుస్తుందని పి యు సి చైర్మన్, ఆముదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రమైన బూర్జలో డ్వాక్రా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన "మన డబ్బులు-మన లెక్కలు" కార్యక్రమంలో శాసనసభ్యులు కూన రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రతి రూపాయి పొదుపు, ప్రతి లావాదేవీకి సంబంధించిన లెక్కలు పారదర్శకంగా నిర్వహించడం ద్వారా సంఘాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. "మన డబ్బులు-మన లెక్కలు" కార్యక్రమం ద్వారా మహిళల్లో ఆర్థిక అవగాహన, బాధ్యతాయుతమైన పొదుపు అలవాట్లు పెంపొందుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ నాయుడు, వెలుగు ఏపిఎం బాబురావు, ఎండిఓ తిరుపతిరావు, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, ఎంఎంఎస్ అధ్యక్షురాలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, డ్వాక్రా సంఘాల నాయకులు, మహిళలు, పార్టీల నాయకులు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చని చెట్లే పర్యావరణానికి సోపానాలు : డీఎల్‌పీఓ

**పాతపట్నం, జూన్ 5 ప్రభాతవార్త:**




ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాతపట్నం మేజర్ పంచాయతీ పరిధిలోని అంతరాబ గ్రామంలోని స్వర్ణ గ్రామం-2 ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టెక్కలి డివిజనల్ పంచాయతీ అధికారి ఇప్పిలి వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై, గ్రామస్థులు, సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటాలని పిలుపునిచ్చారు. అలాగే మండలంలోని కొరసవాడ గ్రామపంచాయతీలో ఎంపిడిఓ హెచ్ వి రమణమూర్తి , గ్రామ పెద్దలు కలిసి మొక్కలు నాటే కార్యక్రమం మరియు గ్రామసభను నిర్వహించారు.

# వీరఘట్టం తహాశీల్దార్‌గా రాజేశ్వరరావు

**వీరఘట్టం, జూన్ 5 ప్రభాతవార్త**

వీరఘట్టం తహాశీల్దార్‌గా వి.రాజేశ్వరరావు శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన విజయనగరం జిల్లా బొండపల్లి మండలంలో డిప్యూటీ తహాశీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతిపై వచ్చారు. ఆయనకు డీ.టీ ప్రసాదరావు, మండల సర్వేయర్ గాంధీ, ఆరఐ రవితేజ, వీ.ఆర్.ఓల సంఘం నాయకులు, వంజరాపు రమేష్ నాయుడు, వీఆర్వోలు, సర్వేయర్‌లు, కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**కోటబొమ్మాళి, జూన్ 5 ప్రభాతవార్త**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతయని, ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావారణం అందించాలని స్థానిక ఎం పీడీవో కుప్పిల ఫణీంద్రకుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండలం కురుడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అవరణంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ చింతలపూడి ప్రసాదరావుతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో జి.హరిప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మజ్జి కృష్ణారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కొత్తమ్మతల్లికి డమరుకం వితరణ

**కోటబొమ్మాళి, జూన్ 5 ప్రభాతవార్త**

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం, కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కొత్తమ్మతల్లి దేవస్థానంకు గుంటూరుకు చెందిన గార్లపాటి హేమ డమరుకం (బోగం బెల్)ను కనుకుగా (వితరణగా) శుక్రవారం ఆలయ కార్యనిర్వాహాధికారి వాకచర్ల రాధాక్రిష్ణకు అందజేశారు. అమె స్థానిక ఎలఎసఐసి కార్యాలయంలో అధికారిగా పని చేస్తున్నారు. వీరికి ఆలయ సాంప్రదాయం ప్రకారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో హేమ తండ్రి సతీష్ కుమార్ కుటుంబసభ్యులు ఉన్నారు.

6vzm15:6vzm15.qxd 05-06-2026 23:36 Page 1



## రైతులకు యూరియా కార్డులు పంపిణీ

**గరివిడి, జూన్ 5, ప్రభాత వార్త:**



మండల కేంద్రం గరివిడిలో 15 మంది రైతులకు యూరియా కార్డులను మాజీ ఎంపిపి పైల బలరాం పంపిణీ చేశారు. రైతులకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఈ సందర్భంగా బలరాం పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొండ పాలెం పంచాయతీలో బలరాం మొక్కలు నాటి పచ్చదనానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఆయన అన్నారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, టిడిపి నాయకులు బోర రమణ మూర్తి,మహంతి రమణ మూర్తి, శీరపు శ్రీను,గొట్టిముక్కల సత్తిరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ పర్వీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పని కల్పించాలని కోరుతూ ఫేకర్ కాంట్రాక్టు కార్మికుల నిరసన

**గరివిడి, జూన్ 5 , ప్రభాత వార్త:**



ఫేకర్ కాంట్రాక్టు కార్మికులు పని కల్పించాలని కోరుతూ కర్మాగారం ఎదుట నిరశన చేపట్టారు. కర్మాగారం మూసివేత తో ఉపాది కోల్పోయామని 91 మంది కార్మికులు తమ వేదన వ్యక్తం చేశారు.వేరే ప్రాంతాలకు చెందిన పని వాళ్ళతో యాజమాన్యం కర్మాగారంలో పనిచేయిస్తున్నారు కానీ తమకు అదే పని చేసే అవకాశం కల్పించక పోవడం విచారకరమన్నారు. ఫేకర్ లో అన్ని విభాగాల్లో పనిచేసే కార్మికులకు యాజమాన్యం సెటిల్మెంట్ చేసిందని 91 మందికి సెటిల్మెంట్ చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కి తమ సమస్య పై ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఉన్నతాధికారులు ఆదేశాలను కార్మిక శాఖ అధికారులు పట్టించుకోక పోవడం దారుణమని వారు ఆవేదన వ్యక్తంచేశారు. 91 మంది కార్మికుల కు ఫేకర్ యాజమాన్యం న్యాయం చేయాలని వారు కోరారు.

## సిహెచ్‌సిని అకస్మాత్తుగా తనిఖీ చేసిన కలెక్టర్

**కురుపాం, జూన్ 5, ప్రభాతవార్త :**



కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఎస్ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను రోగుల వద్దకు స్వయంగా వెళ్లి అడిగి తెలుసుకున్నారు. పలు విభాగాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. రోగులకు అందజేస్తున్న మందులను పరిశీలించారు. ఆసుపత్రిలో అందు తున్న సేవలను సంతృప్తికరంగా ఉన్నా యా లేవా అని రోగులకు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సంతృప్తికరము కలిగే విధంగా డాక్టర్స్ వైద్య సిబ్బంది వ్యవహరించాలని ఆయన సూచించారు.

## ఘనంగా వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం

**మక్కువ, జూన్ 5, ప్రభాత వార్త:**



మండల కేంద్రంలో శుక్రవారం వైసీపీ ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే భారీ గర్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను వంచన చేస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ వైసీపీ శ్రేణులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి,మాజీ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక.రాజన్నదొర హాజరయ్యారు. వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ చంద్రబాబు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వైసీపీ కార్యదర్శి,పార్వతిపురం నియోజకవర్గ వైసీపీ పరిశీలకులు,మక్కువ జడ్పీటీసీ మావుడి.శ్రీనివాస్ నాయుడు,మక్కువ మండల వైసీపీ అధ్యక్షులు మావుడి.రంగు నాయుడు గారు,జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి దండి శ్రీనివాసరావు ,మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రాజన్నదొర కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అమలు చేయలేని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని పూర్తిగా విస్మరించారని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై స్పష్టత ఇవ్వ కుండా ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు అధికారం కోసం విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు,రైతులను మోసగించారని ఆయన తీవ్ర విమర్శలు చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు.అలాగే చంద్రబాబు గారు వెన్నుపోటులో దిట్ట అని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని మరింత బలంగా గెలిపించి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఆయన నాయకులకు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## రాయి అడ్డొచ్చినా ఎదుగుదల ఆగలేదు!

### జీవితం ఎంత కఠినమైనా పోరాటం ఆపొద్దు!

**గరుగుబిల్లి , జూన్ 5, ప్రభాతవార్త :**



ఎండలు మండుతున్నాయి... అడవులు తగ్గిపోతున్నాయి... ప్రకృతి సమతుల్యత దెబ్బతింటోంది. ఇలాంటి సమయంలో మనిషికి, సమాజానికి, ప్రకృతికి ఓ గొప్ప సందేశం ఇస్తున్న ఈ దృశ్యం అందరినీ ఆలోచింపజేస్తోంది. భారీ రాయి తనపై పడినా... వేర్లు నేలను వదల్లేదు. కొమ్మలు ఆకాశాన్ని చేరాలనే ఆశను కోల్పోలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎంత భారాన్ని మోయాల్సి వచ్చినా... ఆ చిన్న చెట్టు జీవించడం మానలేదు... ఎదగడం ఆపలేదు.ప్రకృతి మనకు చెబుతున్న గొప్ప పాఠం ఇదే... పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్నా, సమస్యలు ఎంత పెద్దవైనా, ఆశను వదులుకోకపోతే ఎదుగుదల ఆగదు. ఒక చెట్టు రాయి బరువును భరిస్తూ నిలబడగలిగితే, మనిషి తన జీవితంలోని కష్టాలను జయించి ముందుకు సాగలేడా?ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా... ప్రకృతిని కాపాడుదాం, మొక్కలను పెంచుదాం. అలాగే జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా నిలబడి ముందుకు సాగుదాం. ఎందుకంటే... విజయం అనేది సమస్యలు లేని వారి సొంతం కాదు. సమస్యల మధ్య కూడా నిలబడ్డ వారి సొంతం. రాయి బరువుకి చెట్టు ఓడిపోలేదు... కష్టాల బరువుకి మనం ఎందుకు ఓడిపోవాలి?.

## మన డబ్బులు, మన లెక్కలు కార్యక్రమం పై అవగాహన

**డెంకాద, జూన్ 5, ప్రభాతవార్త :**



మండలంలోని ఏపిఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ అన్ని గ్రామ సంఘాలు, స్వయం సహాయక సంఘాలు మహిళల ఆర్థిక సాధికారత,పారదర్శకత, జవాబు దారితనంపై అవగాహన కల్పించారు.ప్రతి సభ్యురాలు నారీ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు తమ సంఘానికి సంబంధించి ఆర్థిక లావాదేవీలు చెల్లింపులు పరిశీలించుకోవాలన్నారు గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ దొర, డిఆర్డిఏ ఏపీఎం దేవుడు బాబు, సీసీలు విశ్వేశ్వరరావు,సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గజరాజులను చూసి రూరల్ ప్రాంత ప్రజలు గజగజ ..!

**సాలూరు, జూన్ 5, ప్రభాతవార్త :**



సాలూరు మండలం మావుడి పంచాయతీ పురిగాని వలస సమీంలో ఉన్న తోటల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును చూసిన రూరల్ ప్రాంత ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అంతేకాకుండా అక్కడ రైతు పొలంలో ఉన్న పంపుసెట్టు ఏనుగులు ద్వంసం చేయడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన చెందుతు న్నారు.అలాగే ఈ మధ్య పక్కన ఉన్న మండలంలో గజరాజులు చేసిన నష్టం తెలుసుకొని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఫారెస్ట్ అధికారులు రంగంలోకి దిగి రెవెన్యూ,విధ్యుత్,పోలీస్ శాఖ అధికారులకు ఈ విషయం చెప్పి అప్రమత్తంచేసారు.అలాగే రేంజర్ తవిటి నాయుడు ఏనుగులు సంచరించే ప్రాంతంలో రూరల్ ప్రాంత ప్రజలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు దృష్టికి తీసుకు వెళ్లారని సమాచారం.ఎందుకంటే ఏనుగులు చూడడానికి అత్యుత్సాహంతో వచ్చే జనాలను కంట్రోల్ చేయకపోతే ప్రాణనష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు.అలాగే రెండోరోజు కూడా సేమ్ లొకేషన్ పురగాని వలస కొండ ప్రాంతాలలో ఏనుగులు ఉన్నట్టుగా ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు.

## లారీ ఆక్సిడెంట్‌లో ఒకరి మృతి

**గరుగుబిల్లి, జూన్ 5, ప్రభాతవార్త**



శుక్రవారం ఉదయం సుమారు 7 గంటల సమయంలో బలిజిపేట మండలం వేంగాపురానికి చెందిన బొంగు వెంకట్ నాయుడు అనే వ్యక్తి తన కూతురు లావణ్యను బస్సు ఎక్కించడానికి గరుగుపల్లి వచ్చి తిరిగి వెళ్లే సమయంలో రావుపల్లి , కొత్తపల్లి గ్రామాల మధ్య వెంకట శివ దుర్గ రైస్ మిల్ సమీపంలో ఒక లారీ కిందపడి మరణించడం జరిగింది . అతను బలిజిపేట జూనియర్ కాలేజ్‌లో అటెండర్‌గా పనిచేస్తున్నారు. ఈ కేసులో గరుగుబిల్లి ఎస్ఐ కేసు నమోదు పరిచి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం పూర్తయ్యాయి. లారీ డ్రైవర్ ఈశ్వరరావు పోలీసుల అదుపులో ఉన్నాడు.

## ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 2.0 కు గ్రామ సభలు విజయవంతం చేయాలి

**బలిజిపేట, జూన్ 5, ప్రభాతవార్త:**

బలిజిపేట మండలంలో వివిధ గ్రామాలలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ (గ్రాహీూ-+) 2.0 అమలులో భాగంగా గ్రామ సభల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సంబంధిత గ్రామ పంచాయతీలలో జూన్ 10వ తేదీలోగా గ్రామ సభలను నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు నేడు మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. గ్రామ సభలలో అర్హులైన లబ్ధిదారుల జాబితాను పరిశీలించి, పారదర్శకంగా తుది ప్రాధాన్యత జాబితా (గ్రాతీఅశీతీత్‌ఎ ాఅర్) రూపొందించే ప్రక్రియ చేపట్టినట్లు హౌసింగ్ ఏఈ గుల్లా దివాకర్ తెలిపారు.గ్రామ సభల ద్వారా ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అర్హులైన నిరాశ్రయ కుటుంబాలకు గృహాల మంజూరులో పారదర్శకత, జవాబుదారీతనం పాటించబడుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే గ్రామ సభల నివేదికలను నిర్ణీత గడువులోపు ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

## చిన్నారుల సమగ్ర అభివృద్ధికి ఏఐ కీలకం

**రామభద్రపురం, జూన్ 5, ప్రభాత వార్త :**

కృత్రిమ మేధస్సుపై కార్యకర్తలకు శిక్షణ.లో బాడంగి సిడిపిఓ సుజాత చిన్నారుల సమగ్ర అభివృద్ధి, ప్రారంభ దశలో మెదడు వికాసం, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు (ఏఐ ఎనేబుల్డ్ ఈసిడీ)కృత్రిమ మేధస్సు ఆధారిత ప్రారంభ బాల్య వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లీ బడింది ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో బూసాయ వలసజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని సిడిపిఓ సుజాత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ప్రారంభ అయిదేళ్లపాటు వారి భవిష్యత్ అభివృద్ధికి అత్యంత కీలకమైనవని, అంగన్వాడీ కార్యకర్తలు ఎర్లీ స్టిమ్యులేషన్ కార్యకలాపాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఇందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. చిన్నారుల ప్రారంభ దశలో మెదడును చురుకుదనాన్ని పెంచడం, కార్యకలాపాల ప్రాముఖ్యత, అలాగే కృత్రిమ మేధస్సు ఆధారిత ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవడం అనేవి ఈ శిక్షణ అత్యంత కీలకమైందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య శాఖ వైద్యాధికారిఎం అపర్ణ మాట్లాడుతూచిన్నారుల ఆరోగ్యంపై తీసుకునే శ్రద్ధలో మన బాధ్యత ఎలా ఉండాలనే అంశాలను వివరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ కే కృష్ణకుమారి రత్నకుమారి సూర్యకుమారి అంగన్వాడి టీచర్ అందరూపాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### మిమ్స్ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్ వర్మ

**నెల్లిమర్ల, జూన్ 5, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నించాలని మిమ్స్ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పూసపాటి ప్రభాకర్ వర్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మిమ్స్ మెడికల్ కాలేజీలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు, పీజీ విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ వర్మ ముఖ్య అతిథిగా పాల్గొని పర్యావరణ పరిరక్షణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటడంతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పీజీ విద్యార్థులు, అధ్యాపకులు, ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నవ చేతన, బాల్యారంభ అభివృద్ధిపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**పాచిపెంట, జూన్ 5, ప్రభాతవార్త :**



మూడు సంవత్సరముల పిల్లల నుండి ఆరు సంవత్సరాలు పిల్లల మనోభావాలు తెలుసుకొని వారికి ఉత్తమ జీవితాన్ని ప్రసాదించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆ కార్యక్రమంలో భాగంగా నవచేతన బాల్యారంభ అభివృద్ధి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ టి దుర్గ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి దుర్గా అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట కేజీబీవీ పాఠశాల లో అంగన్వాడి కార్యకర్తలకు బాల్య రంభ అభివృద్ధిపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఆమె ప్రారంభించారు. . అలాగే ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బొత్స అనంతలక్ష్మి మాట్లాడుతూ తొలి 1,000 రోజులు చిన్నారి భవిష్యత్తును నిర్ణయించే స్వర్ణావకాశంప్రతి చిన్నారికి జీవితంలో అత్యుత్తమ ఆరంభాన్ని అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధి స్క్రీనింగ్‌పై రాష్ట్రవ్యాప్త సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. గర్భధారణ నుండి రెండేళ్ల వయస్సు వరకు ఉండే తొలి 1,000 రోజులు చిన్నారి జీవితంలో అత్యంత కీలకమైన కాలమని పేర్కొన్నారు. ఈ సమయంలో పిల్లల మెదడు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి సెకనుకు దాదాపు 10 లక్షల న్యూరల్ కనెక్షన్లు ఏర్పడతాయని తెలిపారు. పిల్లల మెదడు అభివృద్ధిలో 80 శాతం మూడు సంవత్సరాల వయస్సులోపు, 90 శాతం ఆరు సంవత్సరాల వయస్సులోపు పూర్తవుతుందని వివరించారు.బాలల అభివృద్ధిలో ఆలస్యాలను ముందుగానే గుర్తించి సకాలంలో జోక్యాలు చేపట్టేందుకు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య మరియు ఆరోగ్య శాఖతో సమన్వయంగా “నవచేతన” అనే మొబైల్ ఆధారిత అభివృద్ధి స్క్రీనింగ్ సాధనాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాధనం 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల అభివృద్ధిని అంచనా వేయడానికి ఉపయోగపడుతుందని చెప్పారు.నవచేతన వేదిక ద్వారా అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలలో స్థూల చలన నైపుణ్యాలు, సూక్ష్మ చలన నైపుణ్యాలు, భాషా అభివృద్ధి, జ్ఞాన వికాసం మరియు సామాజిక-భావోద్వేగ అభివృద్ధి వంటి ఐదు ప్రధాన అభివృద్ధి రంగాలను వ్యవస్థీకృతంగా పరిశీలించగలరని తెలిపారు. క్షేత్రస్థాయి సిబ్బందికి అభివృద్ధి మైలురాళ్ల ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం, వయస్సుకు అనుగుణమైన స్క్రీనింగ్ నిర్వహించడం, అభివృద్ధి ఆలస్యాలు మరియు వైకల్యాలను గుర్తించడం, ముందస్తు రిఫరల్ మరియు జోక్యాలను ప్రోత్సహించడం, కుటుంబ స్థాయిలో పోషణాత్మక సంరక్షణ పద్ధతులను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు ఇంటి వద్దనే స్పందనాత్మక సంరక్షణ, ఆటలు, సంభాషణ, పోషణ మరియు ప్రారంభ అభ్యసన కార్యక్రమాల ద్వారా పిల్లల అభివృద్ధికి మరింత సమర్థవంతంగా తోడ్పడగలరని తెలిపారు.“ప్రతి చిన్నారి విలువైనవాడు” అనే నమ్మకంతో ప్రభుత్వం బాల్యారంభ అభివృద్ధిలో పెట్టుబడి పెడుతోందని, నవచేతన కార్యక్రమం ద్వారా అభివృద్ధి సంబంధిత సమస్యలు ఉన్న ఏ చిన్నారి కూడా గుర్తించబడకుండా మిగలకుండా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు.శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ అనంతలక్ష్మి సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పెద్ది సినిమాలో కొండగట్టు పాత్రలో యువ నటుడు హరి విశ్వనాథ్

**కొత్తవలస, జూన్ 5 (ప్రభాతవార్త):**

సినిమా రంగంలో ఒక్క అవకాశం కోసం వేలాది మంది ఎదురుచూస్తుంటారు. అలాంటి పోటీ ప్రపంచంలో చిన్న చిన్న అవకాశాలను సైతం పెద్ద అడుగులుగా మార్చుకుంటూ ముందుకు సాగుతున్నారు యువ నటుడు విశ్వనాథ హరికుమార్. ఇటీవల తెరకెక్కిన “పెద్ది” సినిమాలో చిన్న సీన్‌లో కనిపించిన హరికుమార్, ఆ చిన్న అవకాశాన్ని తన సినీ ప్రయాణంలో మరో మెట్టుగా భావిస్తున్నారు. చిన్న పాత్ర అయినప్పటికీ, పెద్ద తెరపై కనిపించడం తనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చిందని చెబుతున్నారు.ఇప్పటికే సుమారు 35కి పైగా షార్ట్ ఫిలిమ్స్‌లో నటించిన ఆయన, “దేవర” సినిమాలో పెళ్లికొడుకు పాత్రలో కూడా నటించారు. అంతేకాకుండా నాలుగు టెలివిజన్ సీరియల్స్‌లో నటించి, ప్రముఖ యూట్యూబ్ ఛానళ్లలో రూపొందిన వెబ్ సిరీస్‌లలో కూడా తన నటనతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు.కేవలం సినిమాలకే పరిమితం కాకుండా, బజాజ్ వంటి ప్రముఖ కంపెనీల ఏసీ ప్రకటనల్లో కూడా నటించి కమర్షియల్ రంగంలోనూ తనకంటూ గుర్తింపు సంపాదించుకున్నారు.“నేడు చిన్న పాత్ర చేసినా.. రేపు పెద్ద సినిమా తీయడమే నా కల” అని చెప్పే హరికుమార్, భవిష్యత్తులో తన సొంతంగా ఒక పెద్ద సినిమా నిర్మించి ప్రేక్షకుల ప్రేమను గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

కొమరాడ జూన్ 5 ప్రభావత వార్త మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కొమరాడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ అన్నారు. శుక్రవారం పాలెం పంచాయితీ రావికోన గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25
వార్త

## ఎల్. కోట మండల తహసీల్దార్‌గా హరి

**లక్క వరపు కోట, జూన్ 5, ప్రభాత వార్త :**




లక్క వరపు కోట మండల నూతన తహసీల్దార్ గా పి హరి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు ఇతను బోగాపురం మండలం ఇంచార్జి తహసీల్దార్ గా పని చేస్తూ పదోన్నతి పై జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు మేరకు వచ్చి నట్లు అయన తెలిపారు ఎల్ కోట తహసీల్దార్ గా పని చేసిన కోరాడ శ్రీనివాసరావు కి డెప్యూటీ కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ కావడం తో ఇప్పటి వరకు ఇంచార్జి తహసీల్దార్ గా టి రమేష్ బాధ్యతలు నిర్వహించడం జరిగింది ఇప్పుడు కొత్త తహసీల్దార్ రావడం తో శుక్రవారం నుంచి పూర్తి బాధ్యతలు హరి చేపట్టారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతు మండలం లో రెవిన్యూ సమస్యలు పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని తహసీల్దార్ హరి తెలిపారు.

## అంగన్వాడీలకు నవచేతన్ యాప్ పై శిక్షణ

**నెల్లిమర్ల, జూన్ 5, ప్రభాతవార్త:**



మండలంలోని అంగన్వాడీ బోధకులకు నవచేతన యాప్ వినియోగంపై శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బాలికోనత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ రేఖ వాణి యాప్ వినియోగం, శిశువుల స్క్రీనింగ్, వివరాల నమోదు తదితర అంశాలపై సమగ్రంగా బోధకులకు వివరించారు. ఏ ఐ స్క్రీనింగ్ ఇంటలిజెన్స్ ఆర్టిఫిషల్ 0-6 సంవత్సరములు లోపు పిల్లలకు 9 క్యాటగిరీలుగా విభజించి స్క్రీనింగ్ చేసే విధానం పై అవగాహన కల్పించారు. వాటి ద్వారా పిల్లల్లో ఉన్న చిన్న చిన్న లోపాలను ఏ విధంగా గుర్తించాలి, గుర్తించిన వారిని ఎలా రిఫర్రల్ కి పంపించాలి అనే అంశాలను వివరించారు. నవచేతన లో 0-3 లోపు పిల్లలకు మెదడు అభివృద్ధి 80% ఉంటుందని అందువల్ల తల్లిదండ్రులు, అమ్మమ్మ, నాన్నములు ప్రేమ పూర్వకంగా మాటల ద్వారా, ఆటల ద్వారా కథలు ద్వారా పిల్లలకు దగ్గరగా ఉంటూ ఎక్కువ విషయంపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ఈ వయసులో ఒక్క నిమిషానికి 10 లక్షల న్యూరాలస్ వృద్ధి చెందుతాయని, తల్లి గర్భం లో ఉన్నప్పటి నుంచి పిల్లలు మూడు సంవత్సరముల లోపు 1000 పదాలను నేర్చుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతివాడ పీహెచ్సి డాక్టర్ అనిల్ కుమార్ హైపర్ యాక్టివ్ ఏ డి హెచ్ మైల్డ్ స్టోన్స్ 0-6 పిల్లలకు ఆర్ బి ఎస్ కే గురించి అవగాహన కల్పించారు, కార్యక్రమంలో ఏసీడీపీఓ సత్యవతి సూపర్వైజర్స్ టి. త్రినాధ, బి. శారద, పైడితల్లి, రమణమ్మ, ఉమా, హెల్త్ విజిటర్,యాప్స్ న్యూట్రిషన్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి నెల్లిమర్ల మండలం నగర పంచాయతీలోని అన్ని కేంద్రాల అంగన్వాడి బోధకులు హాజరయ్యారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**తెర్లాం (ప్రభాత వార్త :**




ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి జీవనరాణి ఆదేశించారు. శుక్రవారం ఆమె పెరుమాలి, తెర్లాం ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజలకు అన్ని వేళల అందుబాటులో ఉండి సేవలందించాలన్నారు. రికార్డును సక్రమంగా నిర్వహిం చాలన్నారు. క్యాన్సర్ వ్యాధి నివారణ కొరకు అందుబాటులో ఉన్న హె పి వి వాక్సిన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే తెర్లాం ఆసుపత్రి వార్డు లలో ఉన్న రోగుల తో మాట్లాడి బాగోగులు తెలుసుకొని, వైద్యం ఎలా అందుతుందో అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలలో ప్రసవాలపై ప్రజలకు అవగాహన కల్పించి, ఆసువత్రి ప్రసవాళ్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే అంతర్జాతీయ యోగ దినోత్సవంను విజయవంతం చేయాలన్నారు. పెరుమాలి, తెర్లాం వైద్యాధికారులు, శెట్టి శ్రీనివాస్ రావు,మనోజ్ఞ రమణి, వెంకటేష్, రెడ్డి స్వాతి, వంశీ, ఆయా ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

## అనుమతి ఇవ్వలేదంటే భయపడినట్లేనా.. జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన

**శృంగవరపుకోట,జూన్5,ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో జనసేన పార్టీ అధినేత ఏపీ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బహిరంగ సభకు అనుమతి ఇవ్వలేదంటే అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం మాఅధినేతను చూసి భయపడినట్లేనని ఊహించికోవల్సి వస్తుందని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ తెలిపారు.గురువారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బహిరంగ సభను నిర్వహించేందుకు పవన్ కళ్యాణ్ కు అనుమతులు నిరాకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు

## భూమి సర్కారుది... పెత్తనం ప్రైవేటు ది..

**చీపురుపల్లి జూన్ 5 ప్రభాతవార్త :**



చీపురుపల్లి మండలం కర్లాం రెవెన్యూ పరిధిలో సుమారు 25 కోట్ల విలువచేసే ప్రభుత్వ భూమిని ప్రైవేటు పెత్తందారులు కబ్జాకి పాల్పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కానీ పాల్గొని సమసపట్ల కన్నీటి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది..కర్లాంలో 87.34 ఎకరాలు ప్రభుత్వ గయాలు భూములు సర్వే నెబర్ 408 లో ఉండగా ఆ భూముల్లో గెస్ట్ హౌస్, ప్రహరీ నిర్మాణం జరిపి యదేచ్ఛగా భీమిలికి చెందిన ఓ వ్యక్తి సుమారు 87.34 ఎకరాల ప్రభుత్వ భూములు హస్త గతం చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. రైతులు పంట పొలాల్లోకి వెళ్లకుండా అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టడంతో సదరు కబ్జాదారుని ఆక్రమణలను బయటపెట్టడానికి గ్రామస్తులు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు సిద్ధమవుతున్న రైతులు పలు ఆరోపణలు చేస్తున్నారు. సుమారు రూ.25 కోట్లు విలువైన భూములు ప్రభుత్వానికి ఉన్నప్పటికీ రెవెన్యూ యంత్రాంగం ఆ భూ సమస్య వైపు ఎందుకు చూడడం లేదు అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. చీపురుపల్లి మండలంలోని కర్లాం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 408లో 87.34 ఎకరాలు ప్రభుత్వ భూములే అని, రెవెన్యూ రికార్డులు ప్రకారం 87.34 ఎకరాలు గయాలు భూములుగా నమోదై ఉన్నాయి అన్నారు. అందులో ఎలాంటి పట్టాలు మంజూరు కాలేదు అని,ఆ భూముల్లో అక్రమ కట్టడాలపై ఇంతవరకు తమ దృష్టికి రాలేదు అని తాసిల్దార్ ధర్మరాజు వివరణ ఇచ్చారు.

## పర్యావరణ పరిరక్షణకు భాగస్వాములు కావాలి

### మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

**నెల్లిమర్ల, జూన్ 5, ప్రభాతవార్త :**



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్, టిడిపి నెలిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నెల్లిమర్లలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి బంగార్రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి స్థానిక రామతీర్థం జంక్షన్ నుంచి పార్టీ కార్యాలయం వరకు బంగారు రాజు సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరోతో నడిచిన వాహనాలను ప్రజలు అత్యధికంగా వినియోగించడం వల్ల కాలుష్యం ఏర్పడుతున్నదని, పర్యావరణం దెబ్బతింటుందని అన్నారు. పర్యావరణ దెబ్బతింటే ప్రజల జీవన మనుగడకు ముప్పియార్పడుతుందని ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలని ఆయన సూచించారు. పార్టీ నాయకులు లెంక అప్పలనాయుడు, గేదెల రాజారావు, అవనాపు సత్యనారాయణ, అట్టాడ శ్రీధర్ (బుజ్జి), కాళ్ల రాజశేఖర్, బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, పోతల రాజప్పన్న, రెడ్డి వేణు, నల్లం శ్రీనివాసరావు, బైరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి, చందక గౌరీ తదితరులు పాల్గొన్నారు. ప్రజా దర్బారులో వినతుల స్వీకరణ అనంతరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన పలువురు నుంచి వినతులు స్వీకరించారు.

